

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ
తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను


సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం
సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 362 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | ఆదివారం 9 మార్చి 2025 | వెల : 4/-

# కొత్తగా కమలదండు!







- బీజేపీకి స్పేస్ ఇచ్చిన మండలి ఎన్నికలు
- ఉత్తర తెలంగాణలో పట్టు నిలుపుకున్న కమలం
- కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య డైలాగ్ వార్
- పార్లమెంట్ ఎన్నికల ఫలితాల నాటి నుంచి సీన్‌లోకి బీజేపీ
- కాంగ్రెస్‌తో పాటు బీఆర్ఎస్ పార్టీని టార్గెట్ చేస్తూ ఇరుకున పెట్టే ప్రయత్నాలు
- తాజాగా రెండు ఎమ్మెల్సీల సీట్లు గెలవడంతో కొత్త ఆశలు
- రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ సత్తా చాటేందుకు బూస్ట్ దొరికినట్లు అయింది

నిజామాబాద్

తెలంగాణ రాజకీయాలు ఆసక్తికరంగా సాగుతున్నాయి. ఓవైపు అధికార కాంగ్రెస్, మరోవైపు ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య నువ్వా - నేనా అన్నట్లు డైలాగ్ వార్ నడుస్తూ వస్తోంది. కట్ చేస్తే పార్లమెంట్ ఎన్నికల ఫలితాల నాటి నుంచి సీన్ లోకి బీజేపీ వచ్చేసింది. సందర్భాన్ని బట్టి కాంగ్రెస్ తో పాటు బీఆర్ఎస్ పార్టీని టార్గెట్ చేస్తూ ఇరుకున పెట్టే ప్రయత్నాలు చేస్తోంది. ఇదిలా ఉంటే, తాజాగా జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో సత్తా చాటి రాబోయే రోజుల్లో తమకు తిరుగు ఉండబోదన్న సందేశాన్ని ప్రత్యర్థి పార్టీలకు పంపే ప్రయత్నం చేసిందిఇటీవలే తెలంగాణలో మూడు స్థానాల్లో ఎమ్మెల్సీ ఎన్నికలు(2 టీచర్, 1 గ్రాడ్యుయేట్) జరిగాయి. అయితే ఉత్తర తెలంగాణ పరిధిలో జరిగిన టీచర్, గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించింది. టీచర్ల ఓట్లను తమ వైపునకు ఆకర్షించటంతో పాటు, కీలకమైన గ్రాడ్యుయేట్ ఎన్నికలోనూ జెండా ఎగరవేసింది. తద్వారా? 2 స్థానాలను తన ఖాతాలో వేసుకుంది. పార్లమెంట్ ఎన్నికల్లో - మిగతా3లో




## రాష్ట్ర హక్కులపై ప్రతిపాదనలు

- తెలంగాణ ఎంపీల సంచలన నిర్ణయం..
- వాటి కోసం ప్రతిపాదనలు సిద్ధం..
- రాష్ట్రానికి రావాల్సిన నిధులు, పలు హామీలపై చర్చించిన ఎంపీలు
- ఈ సమావేశానికి ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ సహా కాంగ్రెస్ ఎంపీలు హాజరు
- బీఆర్ఎస్, బీజేపీ ఎంపీలు మాత్రం గైర్హాజరు

హైదరాబాద్

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన ప్రజాభవన్‌లో జరిగిన తెలంగాణ ఎంపీల సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, పలు హామీలపై చర్చించిన ఎంపీలు .. కేంద్రానికి పంపేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. మ్నొత్తం 28 అంశాలపై చర్చించి ప్రతిపాదనలు రూపొందించారు. మెట్రో రెండో దశ, మూసీ రివర్ అభివృద్ధి ప్రాజెక్ట్, బేపు ఘాట్‌ను గాంధీ - మిగతా3లో

## మహిళలు రాణించాలంటే చదువుకోవాలి

- రాజీవ్‌గాంధీ కలల్ని.. మహిళా వర్సిటీ విద్యార్థులు నిజం చేయాలి
- ఎన్నికల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే సందర్భం వస్తుంది
- అందులో మీ ప్రాతినిధ్యం ఉండాలని ఆకాంక్షిస్తున్నా
- మహిళలకు అవకాశం ఇస్తే తమ చిత్తశుద్ధిని నిరూపించుకుని ఆదర్శంగా నిలుస్తున్నారు
- అదానీ, అంబానీలతో పోటీపడేలా మహిళలను వ్యాపారవేత్తలుగా



హైదరాబాద్

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్న రాజీవ్‌గాంధీ కలల్ని.. మహిళా వర్సిటీ విద్యార్థులు నిజం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కోఠిలోని వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయంలో రూ.550 కోట్ల విలువైన నూతన భవన నిర్మాణాలు, చారిత్రక కట్టడాల పునరుద్ధరణ పనులకు సీఎం.. శంకుస్థాపనలు చేశారు. ఎన్నికల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే సందర్భం వస్తుందని, అందులో మీ ప్రాతినిధ్యం ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు సీఎం పేర్కొన్నారు. మహిళలకు అవకాశం ఇస్తే తమ చిత్తశుద్ధిని నిరూపించుకుని ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. ఈ యూనివర్సిటీలో చదువుకోవడం ఇక్కడి విద్యార్థుల అదృష్టమని, మీ అన్నగా ఆడబిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం పథకాన్ని అమలు చేస్తున్నానన్న- మిగతా3లో



## మహిళలకు ప్రతీ నెల రూ. 2,500!

- 'మహిళా సమృద్ధి యోజనా' పథకంలో భాగంగా ఈ హామీని అమలు చేయాలని నిర్ణయం
- ఈరోజు మహిళల దినోత్సవం. మన క్యాబినెట్ సమావేశం కూడా అందుకే ఈరోజున పెట్టాం
- మహిళా సమృద్ధి యోజనా పథకానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది
- ఈ హామీని ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో ప్రజలకు ఇచ్చాం
- దాన్ని ఇప్పుడు అమలు చేయబోతున్నాం'
- ఢిల్లీ సీఎం రేఖా గుప్తా



## కాంగ్రెస్ నకిలీ నేతలకు బుద్ధి చెప్పాలి

- కాంగ్రెస్ నేతలపై రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు
- కాంగ్రెస్ నేతలు బీజేపీకి బీ-టీమ్‌గా వ్యవహరిస్తున్నారు
- గుజరాత్‌లో సగం మంది కాంగ్రెస్ నేతలు బీజేపీతో చేతులు కలిపారు.
- బీజేపీకి అనుకూలంగా పనిచేస్తున్నారు.
- బీజేపీకి బీటీమ్‌గా ఉన్న వారిని బయటకు పంపుతాం.



## నేను ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడిని

- నవ్‌సరి సభలో ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు!
- నా జీవితంలో కోట్లాది మంది తల్లులు, సోదరీమణుల ఆశీస్సులు ఉన్నాయి
- అభివృద్ధి చెందిన భారతదేశం వైపు మహిళలను గౌరవించడం తొలి అడుగు
- మహిళా దినోత్సవం, మాతృభూమి గుజరాత్‌లో జరుపుకోవడం సంతోషంగా ఉంది
- నేడు భారతదేశం మహిళల నేతృత్వంలోని అభివృద్ధి మార్గంలో పయనించింది

# ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు..







**పాల్గొని పలువురు ప్రముఖులను సన్మానించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**ఉప్పల్,మార్చి 08 (సూర్యరేఖ)**మహిళలు అన్ని రంగాల్లో రాణించేందుకు ప్రోత్సహించాల్సి అవసరం ఎంతైనా ఉందని ఉప్పల్ నియోజకవర్గ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి అన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ మేకల మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో మంజుల, స్వప్న, స్వర్ణలత, రవళిల నిర్వహణలో భగాయత్ హెచ్ఎండిఏ అవుట్ 8 ఎకరాల పార్కు స్థలంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు.ఈ సందర్భంగా నిర్వహించిన వేడుకల లో ఆట,పాటల సాంస్కృతిక,కార్యక్రమాల్లో అత్యధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.ఈ ఆటల పాటల కార్యక్రమాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ముఖ్య అతిథుల చేతుల మీదుగా తగు బహుమతులు అందజేశారు. ఈ వేడుకలలో చిన్నారులు,సాంస్కృతిక కార్యక్రమాలతో వీక్షకులను ఎంతో ఆకట్టుకున్నాయి. అదేవిధంగా ఉప్పల్ పోలీస్, వైద్య, మున్సిపల్, శాఖలలో విధులు నిర్వహించే వారిలో ఉత్తమ మొదటి ఇద్దరు మహిళ కానిస్టేబుల్స్,ఉత్తమ మొదటి ఇద్దరు నర్సులు,ఉత్తమ మొదటి ఇద్దరు పారిశుధ్య కార్మికురాలకు,వారి ప్రతిభకు తగు గౌరవాన్ని ఇస్తూ వారిని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి శాలువాతో సన్మానించి తగు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి పార్లమెంట్ బిఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ రాగిణిలక్ష్మారెడ్డి, బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు మేకల శిల్పా రెడ్డి,ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి, రామంతాపూర్ కార్పొరేటర్ శ్రీవాణి వెంకట్రా వు, రామంతా పూర్ మాజీ కార్పొరేటర్ గంధం జోత్స్న, అసోసియేషన్ సభ్యులు వక్కంటి శ్రీనివాసరావు, సంగమేశ్వర్ రెడ్డి,సుభాన్ రెడ్డి,శ్రీధర్ రెడ్డి, శివప్రసాదరావు, అంజిరెడ్డి, వెంకటయ్య, రవీందర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి,చిరంజీవి, చంద్రశేఖర రావు, బంగ్లా శ్రీనివాస్ రెడ్డి,నరేంద్ర చౌదరి, గణేష్,విష్ణువర్ధన్ రెడ్డి, వినయ్ సాగర్, కోటేశ్వరరావు,అత్యధిక సంఖ్యలో మహిళలు, భగాయత్ వాసులు,వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# వాహనదారులు హెల్మెట్ ధరించాలి..






**రోడ్డు ప్రమాదాల నివారణపై శ్రీ మేధా స్కూల్ లో అవగాహనా కార్యక్రమం..**

**ట్రాఫిక్ సిఐ రాజేందర్ గౌడ్**

**రాజేంద్రనగర్,మార్చి 08** ద్విచక్రవాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని రాజేంద్రనగర్ ట్రాఫిక్ సిఐ రాజేందర్ గౌడ్ అన్నారు.రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా రాజేంద్రనగర్ లో జరుగుతున్న ద్విచక్ర వాహన రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహనా కార్యక్రమాన్ని బాబుల్ రెడ్డినగర్ శ్రీ మేధా స్కూల్లో నిర్వహించారు. పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు 108 మందికి హెల్మెట్లు ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలుపుతూ ప్లకార్డులను ప్రదర్శిస్తూ కాలనీలో బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐ రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ. ద్విచక్రవాహనదారులు,వాహనం వెనుక కూర్చొన్న వారు ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలని సూచించారు.లేని పక్షంలో జరిమానాతో పాటు మూడు నెలలు డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు.వాహ నదారులు రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.హెల్మెట్ ధరించడం వలన ఆక్సిడెంట్ జరిగిన సమయంలో ప్రాణాపాయం నుండి రక్షించుకోగలమని, నిర్లక్ష్యం వలన ఊహించని ప్రాణ నష్టం జరుగుతుందని తెలిపారు. ట్రాఫిక్ సిగల్స్ విధివిధానాలు, హెల్మెట్ ధరించకపోతే కలిగే నష్టాలపై అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ మండల విద్యాధికారి శంకర్ రాథోడ్, పాఠశాల కరస్పాండెంట్ సోమ శ్రీనివాస్ గుప్తా, డైరెక్టర్ భీమిరెడ్డి, ప్రిన్సిపల్ రాజు, రాజేష్ కుమార్, సందీప్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు కృషి,పట్టుదలతో సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు సాధించాలి






**లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ సిద్దాల బీరప్ప**

**ఘనంగా లార్డ్స్ స్కూల్ 20 వ వార్షికోత్సవం**

**తుర్కయంజాల్,మార్చి08(సూర్య రేఖ)** విద్యార్థులు కృషి,పట్టుదలతో ఉన్నతంగా చదువుకోవాలని లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ సిద్దాల బీరప్ప సూచించారు. సాయంత్రం తుర్కయంజాల్ లార్డ్స్ స్కూల్ లో 20 వ వార్షికోత్సవ వేడుకలు లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ సిద్దాల బీరప్ప,వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డి,లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ డైరెక్టర్ శ్రీలత,లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ డిన్ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్తకుర్మ శివకుమార్,21వ వార్డు మాజీ కౌన్సిలర్ కొత్తకుర్మ మంగమ్మ శివ కుమార్ ముఖ్య అతిధులుగా హాజరై మాట్లాడుతూ..ఎన్ని తరాల వారికైనా తరగని ఆస్తి విద్య అని,అది ఎంత పంచితే అంత పెరుగుతుందని అన్నారు.దీనికి స్కూల్ ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల పాత్ర కూడా ఎంతగానో అవసరమని అన్నారు.పిల్లల రోజువారి కార్యకమాలపై ధృష్టి పెట్టాలని,పౌష్టిక ఆహారం ఇవ్వాలని తెలిపారు.విద్యార్థులు నేటి సాంకేతిక విద్యను సక్రమంగా ఉపయోగించుకోవాలని సూచించారు.మొబైల్ ఫోన్లకు, టీవీలకు దూరంగా ఉండాలన్నారు.విద్యార్థులు ప్రణాలిక బద్ధంగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.అనంతరం లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ సిద్ధాల బీరప్ప మాట్లాడుతూ. తల్లిదండ్రులకు లార్డ్స్ యాజమాన్యంపై ఉన్న అమితమైన నమ్మకం,వారి ప్రోత్సాహంతో అధ్యాపక బృంద అహర్నిశలు కృషి,పిల్లల పట్టుదల మా ఈ విజయానికి కారణాలన్నారు. విద్యార్థులను అన్ని రంగాల్లోనూ ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు.లార్డ్స్ విద్యాసంస్థ 20 సంవత్సరాలలో ఎంతోమంది విద్యార్థులను ఉత్తమ భావి భారత పౌరులుగా తీర్చిదిద్దామని పేర్కొన్నారు.లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..లార్డ్స్ స్కూల్లో విద్యతోపాటు అన్ని రంగాల్లో రాణించి ముందు వరుసలో ఉంటామని తెలిపారు.ఏకాగ్రతతో చదివి విజయ శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ డైరెక్టర్స్ శ్రీలత మాట్లాడుతూ..విద్య అనేది నిరంతరమైన ప్రక్రియ అని మా దగ్గర ఉన్న ప్రతి ఉపాధ్యాయుడు నిత్యం విద్యార్థుల్లా కష్టపడుతూ విద్యార్థులతో మమేకమై విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయడంలో సఫలీకృతులవుతున్నారని తెలియజేశారు.అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు సభికులను అలరించాయి.ఈ కార్యక్రమంలో లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ డిన్ సతీష్ కుమార్,వైస్ ప్రిన్సిపల్ బెర్లు వెంగల్ రెడ్డి,ఇంచార్జి రేఖ,ఉపాధ్యాయు బృందం, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్త కుర్మ మంగమ్మ శివకుమార్**



**తుర్కయంజాల్,మార్చి08(సూర్యరేఖ)** అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను తుర్కయంజాల్ మున్సిపాలిటీలో ఘనంగా నిర్వహించారు.ప్రధానంగా 21వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్త కుర్మ మంగమ్మ శివకుమార్,టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త కుర్మ శివకుమార్ ల ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి.కొత్త కుర్మ మంగమ్మ మాట్లాడుతూ..మహిళలు అన్ని రంగాలలో ముందుండి దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని,ప్రతి స్త్రీ,బాలిక ఎదగడానికి అభివృద్ధి చెందడానికి విజయం సాధించడానికి సమాన అవకాశాలు ఉండేలా చూసుకోవడం మన సమిష్టి బాధ్యత అని వారన్నారు.స్త్రీ లేనిదే జననం లేదన్నారు.ఈ సృష్టిలో అన్నిటికీ మూలమైంది స్త్రీ మాత్రమేనని సమాజంలో స్త్రీలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని,పురుషులతో సమానంగా అవకాశాలు పొందాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో భావిత,మల్లిక,శ్యామల తదితరులు పాల్గొన్నారు.

## పార్క్ స్థలాన్ని కాపాడాలి..

**కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలి**

**భవాని కాలనీ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్**



**గండిపేట్,మార్చి 08** బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని భవానికాలనీ పార్కు స్థలం కబ్జా నుంచి కాపాడాలని కాలనీవాసులు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి శనివారం వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు మంత్రితో మాట్లాడుతూ...తమ కాలనీలో పార్కులు, వాటర్ ట్యాంక్,కమ్యూనిటీ హాల్,దేవాలయ నిర్మాణం గతంలో వెంచర్ చేసిన వ్యక్తులు వదిలి వేయడం జరిగిందని తెలిపారు.కాగా ఇటీవల ఓ వ్యక్తి పార్కు స్థలాన్ని నకిలీ డాక్యుమెంట్ సృష్టించి అమ్మేశారని మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు.దీంతో తమ కాలనీకి పార్క్ స్థలం లేకుండా పోతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.స్పందించిన రెవెన్యూ మంత్రి సంబంధిత అధికారులకు లేఖ రాస్తూ వివరణ కోరారు.అదేవిధంగా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకొని కాలనీ వాసులకు న్యాయం చేకూరేల చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా కాలనీ అసోసియేషన్ సభ్యులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.మంత్రిని కలిసిన వారిలో అశోక్ కుమార్, శైలజ,వెంకటేష్,నాగేశ్వర్ రెడ్డి, తిరుపతి రెడ్డి,ప్రవీణ్,కుమార్,కిరణ్,రాజ్ కుమార్, చక్రధర్ రెడ్డి,లు ఉన్నారు.

## చారిత్రాత్మక ఒప్పందం నేపథ్యంలో ఏఐటియుసి ఆధ్వర్యంలో సంబరాలు



**మందమర్రి, మార్చి08(సూర్యరేఖ)**సింగరేణి గుర్తింపు సంఘం ఏఐటీయూసీతో సంస్థ సిఎండితో మొదటిసారి జరిగిన స్ట్రక్చర్ సమావేశంలో సింగరేణి చరిత్రలో నిలిచిపోయే విధంగా కార్మికుల చిరకాల వాంఛలపై చారిత్రాత్మక ఒప్పందం కుదిరిన నేపథ్యంలో ఏఐటీయూసీ ఆద్వర్యంలో ఏరియాలోని వర్క్ షాప్ లో టపాసులు పేల్చి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు.శనివారం ఏరియా వర్క్ షాప్ పిట్ కార్యదర్శి సిహెచ్ పి.శర్మ అధ్యక్షతన, ఏరియా ఉపాధ్యక్షుడు భీమనాధుని సుదర్శన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ద్వార సమావేశంలో ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై ఎన్నికల్లో ఏఐటీయూసీ కార్మికులకు ఇచ్చిన వాగ్దానాలను ఒప్పంద రూపంలో సాధించిన తీరును కార్మికులకు వివరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. సింగరేణి సిఎండితో మొదటి సారి శుక్రవారం జరిగిన స్ట్రక్చర్ సమావేశంలో కార్మికుల చిరకాల కోరికలు,గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఏఐటియూసి కార్మికులకు ఇచ్చిన వాగ్దానాలను ఒప్పంద రూపంలో సాధించామని హర్షం వ్యక్తం చేశారు.సొంత ఇంటికల పెర్క్స్ పై ఇన్కమ్ టాక్స్ రద్దు,టెక్నికల్ స్టాఫ్ కు సూటబుల్ జాబ్,సొంత ఇల్లు ఉన్న వారికి క్వార్టర్ వెకేషన్,హైదరాబాద్ లో కార్పొరేట్ హాస్పిటల్ నిర్మాణం,హైదరాబాద్ లో నివాసం ఉంటున్న పదవీ విరమణ పొందిన కార్మికులకు సింగరేణి భవన్లో మందులు ఇచ్చుటకు, అన్ని రకాల డెసిగ్నేషన్లను మార్చుటకు,బదిలీ వర్కర్ బదులు జనరల్ అసిస్టెంట్ ట్రైనీగా మార్పు చేయుటకు అంగీకరించడం జరిగిందని తెలిపారు.అలాగే మారుపేర్లపై పనిచేసిన వారి పిల్లలకు డేట్ అఫ్ బర్త్ (పుట్టిన రోజు) మార్పు,11 రకాల అలవెన్సుల పెంపు,ప్లేడేల విషయంలో ఎన్ మైనస్ వన్ విధానానికి స్వస్తి పలుకుటకు అంగీకారం కుదిరిందన్నారు. అలాగే ఏరియాలో కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై స్థానిక జిఎంతో మాట్లాడి పరిష్కరించడం జరిగిందని,వాటిలో భాగంగానే ఇంటర్నల్ రోడ్స్,డ్రైనేజీ సిస్టంను,పాత సివేజ్ లైన్లన్నీ తీసేసి కొత్త లైన్లు వేయడానికి ఒప్పందం చేసుకొని పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు.కార్మికుల ఐక్యతతో ఏఐటీయూసీ యూనియన్ యాజమాన్యంతో చర్చల ద్వారా పరిష్కారం చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ ముల్కల్లపల్లి వెంకటేశ్వర్లు,ట్రేడ్ మెన్ ఇంచార్జీ తిరుపతి,ఏరియా నాయకులు పెద్దపల్లి భానయ్య,ఆంథోనీ దినేష్,అసిస్టెంట్ పిట్ కార్యదర్శి పారుపల్లి రాజేశం,సేఫ్టీ కమిటీ సభ్యులు వేణు,ఎగ్గేటి రాజేశ్వర్ రావు,కొండు వెంకటేష్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**కేకే 5 గనిపై బాణాసంచా కాల్చి సంబురాలు..**

గుర్తింపు సంఘం ఏఐటీయూసీతో జరిగిన స్ట్రక్చర్ కమిటీ సమావేశంలో కుదిరిన ఒప్పందం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కేకే 5 గనిపై ఏఐటీయూసీ నాయకులు బాణాసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు.బ్రాంచ్ జాయింట్ సెక్రటరీ కంది శ్రీనివాస్,ఫిట్ సెక్రటరీ గాండ్ల సంపత్,బానోత్ నాగేశ్వరావు,ఫిట్ నాయకులు సంబురాల్లో పాల్గొని గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఏఐటీయూసీ కార్మికులకు ఇచ్చిన వాగ్దానాలను సాధించిన విజయాలను కేకే 5 గని కార్మికులకు వివరించారు.

# అశోక్ సింగల్ శిశు మందిర్ ఆశయం గొప్పది..





**విద్య వైద్యానికి కాంగ్రెస్ పెద్ద పీఠం వేస్తుంది..**
**మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు..**

**రామాయంపేట,మార్చి 08 (సూర్యరేఖ)** అశోక్ సింగల్ శిశు మందిర్ ఆశయం గొప్పదని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. శనివారం అశోక్ సింగల్ శిశు మందిర్ మూడవ వార్షికోత్సవం రామాయంపేట పట్టణంలోని మేహర్ సాయి ఫంక్షన్ హాలులో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. చదువు అందరికీ అందించాలనే సంకల్పంతో శిశు మందిర్ నిరుపేద విద్యార్థులకు అండగా ఉండి వారికి మంచి విద్యను అందించడంలో కీలకపాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ విద్యా వైద్య రంగాలకు పెద్దపీఠం వేస్తుందని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు.గత ప్రభుత్వ హాయంలో విద్యా వైద్య రంగాలను నిర్వీర్యం చేశారని ఆరోపించారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 14 నెలల్లో మెదక్ నియోజకవర్గంలో ఎంతో అభివృద్ధి చేశామని తెలిపారు.మహిళా డిగ్రీ కళాశాలతో పాటు ఇంటిగ్రేటెడ్ స్కూలు మంజూరు కావడంతో పాటు హాస్టలను కూడా అభివృద్ధి చేశామని తెలిపారు. విద్యను అభివృద్ధి చేయడమే తమ లక్ష్యం అన్నారు. ప్రభుత్వ బడులు హాస్టల్లో మౌలిక వసతులు గతంలో ఎన్నడు లేని విధంగా కల్పించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ విద్య వైద్య రంగాలకు పెద్దపీట వేస్తుందని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు.గత ప్రభుత్వ హయాంలో విద్య వైద్య రంగాలను నిర్వీర్యం చేశారని ఆరోపించారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 14 నెలల్లో మెదక్ నియోజకవర్గంలో ఎంతో అభివృద్ధి చేశామని తెలిపారు.మహిళా డిగ్రీ కళాశాల తో పాటు, ఇంటిగ్రేటెడ్ స్కూలు మంజూరు కావడంతో పాటు, హాస్టల్ లను కూడా అభివృద్ధి చేశామని తెలిపారు. విద్యను అభివృద్ధి చేయడమే తమ లక్షమన్నారు. ప్రభుత్వ బడులు, హాస్టల్లో మౌలిక వసతులు గతంలో ఎన్నడు లేని విధంగా కల్పించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో చౌదరి సుప్రభాత్ రావు,రమేష్ రెడ్డి, డెమే యాదగిరి,శివ ప్రసాద్ రావు,మామిడి సిద్ధ రాములు,కంభంపాటి విప్లవ కుమార్, అల్లాడి వెంకటి, ఎనిశెట్టి అశోక్ గుప్తా,పోచమ్మల అశ్విని శ్రీనివాస్, శిశు మందిర్ ప్రధాన ఆచార్యులు కవిత,శిశు మందిర్ అధ్యక్ష కార్యదర్శులు పడకంటి సంగమేశ్వర్, పండరినాథ్,పాఠశాల ఆచార్యుల బృందం విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.




## నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన అగాపే ట్రస్ట్



**చేగుంట,మార్చి08(సూర్య రేఖ)** మెదక్ జిల్లా చేగుంట మండలం ఇబ్రహీంపూర్ గ్రామంలోని గుండమైన చంద్రంలక్ష్మి నిరుపేద కుటుంబానికి చంద్రం తల్లి చనిపోవడంతో ఆ నిరుపేద కుటుంబాన్ని ఆగాపే ట్రస్ట్ తరపున ఆదుకున్నారు.ఈ మేరకు ట్రస్ట్ తరపున పరామర్శించి ఆర్థిక సహాయంగా రూ.5 వేలు అందించారు.ఈ సందర్భంగా ట్రస్ట్ వారు మాట్లాడుతూ. నిరుపేద కుటుంబాలను గుర్తించి వారికి అండగా ఉండడమే ముఖ్య ఉద్దేశమని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో నర్రా నవీన్ కుమార్,రాగి ప్రభు,జుర్రుస్వామి,నర్రా నరేష్,చౌదరి శ్రీనివాస్, గుండమైన రాజు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు వంటింటికి పరిమితం కాకూడదు..

**స్త్రీ లేనిదే సృష్టే లేదు..**
**ఆర్థికాభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం..**
**మహిళలు వంటింటికే పరిమితం కాకుడదు**
**మహిళలు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలి**
**ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్**



**రాజేంద్రనగర్,మార్చి 08** వివిధ రంగాల్లో సమాజంలో వస్తున్న అవకాశాలను అందిపుచ్చుకొని మహిళలు ఆత్మస్థైర్యంతో జీవించడం శుభపరిణామమని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అన్నారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఆయన నివాసంలో జరిగిన వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మహిళలతో కలిసి కేక్ కట్ చేసి మహిళా మణులతో మహిళా దినోత్సవ సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. సృష్టికి మూలం మహిళలు అని..మహిళలు లేనిదే సృష్టి లేదన్నారు.మహిళలంతా ఆర్థికంగా రాజకీయంగా ముందుకు రావాలని సూచించారు.మహిళలు వంటింటికే పరిమితం కాకుండా చైతన్యంతో ముందుకెళ్తే అన్ని రంగాలు అభివృద్ధి చెందుతారని తెలిపారు.గతంలో మహిళల్లో చదువుకు ఆదరణకు దూరంగా ఉండే వారు కాలం మారినకొద్దీ పురుషులతో సమానంగా పోటీపడి ప్రతి రంగంలో ముందుంటున్నారన్నారు.సృష్టికి మూలమైన మహిళలను ప్రతి ఒక్కరూ గౌరవించాలన్నారు.దేశ స్థితిగతులు మార్చడంలో మహిళలు ప్రముఖ ప్రాత పోషిస్తున్నారని పేర్కొన్నారు. మహిళలు అన్ని రంగాలలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మగవాళ్లకు ధీటుగా అన్ని రంగాలలో రాణించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యాదమ్మ యాదవ్, శరణమ్మ, పుష్ప, ఉమామహేశ్వరి, కవిత, సునీత, రమాదేవి, లక్ష్మి, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# సృష్టికి మూలం మహిళ..... సమాజంలో మహిళల పాత్ర కీలకం

**ప్రతి పురుషుని విజయంలో స్త్రీ పాత్ర కీలకమైనది..**
**స్త్రీ లేకపోతే సృష్టే లేదు..**
**స్త్రీమూర్తులందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు..**
**మనదేశంలో మహిళలకు ప్రత్యేక స్థానం ఉంది.**
**రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇన్చార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి**



**రాజేంద్రనగర్,మార్చి 08** మహిళలే ఈ సృష్టికి మూల కారణమని వారి ఓర్పు సహనం కుటుంబ ఎదుగుదలతో వారి పాత్ర మహా గొప్పదని రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇన్చార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ప్రగతి కాలనీలోని ఆయన నివాసంలో మహిళలతో కలిసి కేక్ కట్ చేసి మహిళలను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...సమాజంలోని అవకాశాలను అందిపుచ్చుకొని ఆదర్శవంతంగా నిలవాలని మహిళలకు పిలుపునిచ్చారు. మహిళలు వంటింటికే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో ముందుండాలని సూచించారు.నేటి సమాజంలో అతివలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, మహిళలు సమాజ భవిష్యత్తుకు పునాది రాళ్ళని కొనియాడారు.మహిళలు లేనిదే మనగడ లేదని,మహిళలే సృష్టికి మూలం అని అన్నారు. మనదేశంలో మహిళలకు ప్రత్యేక స్థానం కల్పించుకున్నామని అన్నారు. కుటుంబాభివృద్ధిలో మహిళ పాత్ర ఎంతో కీలకమైనదని... త్యాగపూరితమైనదని కొనియాడారు. సమాజంలో పురుషుడితో సమానంగా మహిళలూ అన్ని రంగాల్లో రాణిస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఉడుత లక్ష్మీ,అంజమ్మ, లక్ష్మీ,సుధా, ధనలక్ష్మి, అనురాధ,పూజ,మంగ,అరుణ,స్వర్ణ తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల జయంతోత్సవాలకు సహకరించాలి..

**బీఆర్ఎస్ యువ నాయకుడు కార్తీక్ రెడ్డిని కోరిన రాజేంద్రనగర్ సర్కిల్ జై భీమ్ జై రామ్ జయంతి ఉత్సవ కమిటీ -2025**



**రాజేంద్రనగర్,మార్చి08** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో మహనీయుల జయంతోత్సవాలకు సహకరించాలని రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డిని రాజేంద్రనగర్ సర్కిల్ జై భీమ్ జై రామ్ జయంతి ఉత్సవ కమిటీ-2025 కోరారు.నూతనంగా ఏర్పడ్డ రాజేంద్రనగర్ సర్కిల్ మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ అధ్యక్షుడు ఎడ్లకాడి సూర్యం ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు.ఆయనను కలిసి ఏప్రిల్ లో జరగబోయే మహనీయుల జయంతులకు సహకరించాలని కోరారు.కార్తీక్ రెడ్డిని కలిసిన వారిలో వ్యవస్థాపక అధ్యక్షులు పోయిల జీవన్ దాస్,పోతురాజు యాదయ్య, చెన్నయ్య,ప్రధాన కార్యదర్శి దాసరి రమేష్ ,కోశాధికారి మంగలారం శ్రీనివాస్,వీర్లపల్లి నవీన్,పంబాల రాజు,గొడుగు సంజీవ, రఘు యాదవ్, రాముయాదవ్, అరుణ్,చిరంజీవి,ఎడ్లకాడి చంద్రశేఖర్,బర్ల సుమన్, కవ్వగూడెం జనార్దన్ తదితరులు ఆయనను కలిసిన వారిలో ఉన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ తరపున ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవ..

**పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ**



**రాజేంద్రనగర్,మార్చి 08** మణికొండ మున్సిపాలిటీలో ప్రజలకు బీఆర్ఎస్ పార్టీ తరపున ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ అన్నారు.గుడ్ మార్నింగ్ మణికొండ మార్నింగ్ వాక్ సందర్భంగా బీఆర్ఎస్ మణికొండ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో కలసికట్టుగా శనివారం మణికొండ పరిధిలోని బాపిస్ట్ చర్చ్,వీకర్స్ సెక్షన్ కాలనీ,ఎంప్లాయీస్ కాలనీ,పోచమ్మగుడి పరిసర ప్రాంతాలలోని ముఖ్య సమస్య పందేన్ వాగులోని దుర్గాంధంతో పాటు దోమల బెడదతో స్థానికులు తీవ్ర అస్వస్థతకు గురవుతున్నారని తెలిపారు.ఈ సమస్యకు పరిష్కార మార్గం వెంటనే చేపట్టాలని అన్నారు.నీటి సరఫరా పెంపుదలకు గాను,ఆరు ఇంచిల పైప్ లైన్ వేస్తూ దీంతో పాటు డ్రైనేజీ లైన్ కూడా వేయాలని స్థానిక ప్రజలు వారి అభిప్రాయాన్ని తెలియజేశారు.కావున సంబంధిత జలమండలి అధికారులు, మున్సిపల్ అధికారులు,ప్రజా సంక్షేమం దృష్ట్యా తగిన పరిష్కారం కొరకు సహకరిస్తూ చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు భాను చందర్,శ్రీనాథ్,మోహన కృష్ణ,వర్కింగ్ ప్రెసిడెంట్ కుంబగళ్ళ ధనరాజ్,ముఖ్య కార్యదర్శి గుట్టమీది నరేందర్,సీనియర్ నాయకులు సంఘం శ్రీకాంత్,ఉపేందర్నాథ్ రెడ్డి,మాల్యాద్రి నాయుడు, రాజేంద్రప్రసాద్,యాలాల కిరణ్,సుమనళిని,రమణ మూర్తి,కందాడ ప్రవీణ్,బొడ్డు శ్రీధర్,దుర్గేష్,హరి,బిందులతో పాటు స్థానిక నాయకులు పెంటారెడ్డి,గోవర్ధన్ రెడ్డి,రాఘవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మక్కరాజుపేట గ్రామానికి చెందిన మామ కోడలు మృతి..



**చేగుంట,మార్చి08(సూర్యరేఖ)** ఒకే ఇంటికి చెందిన మామ కోడలు ఒక రోజు వ్యవధిలో మృతి చెందిన సంఘటన శనివారం చోటు చేసుకుంది.వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని మక్కరాజుపేట గ్రామానికి చెందిన ఆరేళ్ల సుమలత (35)ఇంట్లో జరిగిన సంసార విషయంలో గొడవ కారణంగా పురుగుల మందు తాగగా అంబులెన్స్ లో గజ్వేల్ ఆసుపత్రికి తరలించారు.ఈ క్రమంలో సుమలతను తరలిస్తుండగా దౌల్తాబాద్ మండలంలోని మాచినపల్లి శివారులో జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ మామ ఆరేళ్ల పోశయ్య (65) ఆర్ వియం ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ శనివారం మృతి చెందారు. మామ పోచయ్య మృతి వార్త తెలుసుకున్న కోడలు సుమలత హతాశురాలై అపస్మారకస్థితి చేరుకోగా ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.ఆరేళ్ల పోచయ్య దౌల్తాబాద్ మండల పరిధిలో జరిగిన ప్రమాదంలో గాయపడి మృతి చెందగా సుమలత తూప్రాన్ మండలం ఘనపూర్ లో అస్వస్థత గురికాగా తూప్రాన్ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్ కు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందింది.మక్క రాజుపేట గ్రామానికి చెందిన మామ కోడలు ఒకే రోజు మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు చోటుచేసుకున్నాయి.మృతి చెందిన సుమలతకు కొడుకు, కూతురు ఉన్నారు.

## మహిళా దినోత్సవంలో పాల్గొన్న రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కొండకళ్ళ నాగేందర్ రెడ్డి



**రాజేంద్రనగర్,మార్చి08** మహిళలు ఆర్థిక పురోగతి సాధించేలా ప్రతి ఒక్కరూ తోడ్పాటును అందించాలని రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కొండకళ్ళ నాగేందర్ రెడ్డి అన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు సదాలక్ష్మీ,బ్లాక్ ప్రెసిడెంట్ రమాదేవి,ఇతర మహిళలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మహిళా అభివృద్ధికి ప్రభుత్వం చొరవతో పని చేస్తుందన్నారు.మహిళా సాధికారత కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని వివరించారు.ఈ సందర్భంగా సీనియర్ నాయకులు సదా లక్ష్మీ,రమాదేవి,ఝాన్సీ ఉమారాణి,ఇతర మహిళలను శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి విగ్నేష్ కట్కూరి,ఉపాధ్యక్షులు చందు యాదవ్,కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

## మహిళా ఆత్మస్థైర్యంతో ముందకు వెళ్ళాలి..

**రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అన్ని రంగాల్లో పెద్దపీట వేస్తోంది**
**మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అబ్దేశి సదాలక్ష్మి**





**రాజేంద్రనగర్,మార్చి 08** ప్రతి మహిళా ఆత్మస్థైర్యంతో సమస్యలను ఎదుర్కొంటూ ముందుకుపోవాలని రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు అబ్దేశి సదాలక్ష్మి సూచించారు.శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని రాజేంద్రనగర్ లో కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం ఆధ్వర్యంలో దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సదాలక్ష్మి మాట్లాడుతూ. స్త్రీమూర్తి గొప్పతనాన్ని వివరిస్తూ, స్త్రీలు సంకల్పబలముతో ఏమైనా సాధించగలరని అన్నారు.మహిళలను అందరూ గౌరవించాలని, మహిళా అభివృద్ధితోనే కుటుంబాలు బాగుపడుతాయని చెప్పారు.మహిళలు ఆత్మరక్షణ కోసం నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు.మహిళల రక్షణ,అభ్యున్నతి కోసం సీఎం రేవంత్ ఎంతో కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అన్ని రంగాల్లో పెద్దపీట వేస్తోందని. సమాన ప్రాధాన్యం కల్పిస్తూ ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షు రాలు దుంబాల ఝాన్సీ రెడ్డి,లక్ష్మి,రాధ, అరుణ, సరిత, సునీత, ప్రభావతి, కవిత తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సేవా ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు..





**మందమర్రి,మార్చి 08(సూర్యరేఖ)**దఅంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మందమర్రి ఏరియా సేవా అధ్యక్షురాలు జి.స్వరూప రాణి దేవేందర్ అధ్యక్షతన వేడుకలను ఘనంగా నిర్వహించారు.పట్టణంలోని సిఈఆర్ క్లబ్ లో శనివారం నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిధులుగా మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి.దేవేందర్, విశిష్ట అతిధి (జడ్పిహెచ్ఎస్ మందమర్రి) హెడ్ మిస్ట్రెస్ పద్మజ, గౌరవ అతిథులు మెడికల్ సూపరింటెండెంట్ ఎన్.జయవాని,ఏరియా హాస్పిటల్ రామకృష్ణాపూర్,సిఎంఓఏఐ ప్రెసిడెంట్ రమేష్ హాజరై జ్యోతి ప్రజ్వలన గావించి,కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మను పూజించు, భార్యను ప్రేమించు, సోదరుని దీవించు,ముఖ్యంగా స్త్రీని గౌరవించు ఎక్కడ స్త్రీలు గౌరవించబడతారో అక్కడ దేవతలు పూజలందుకుంటారని, ఎక్కడ స్త్రీలు గౌర వించబడరో అక్కడ ఎంత గొప్ప సత్కార్యాలైనను ఫలించవు అని మన సంస్కృతి తెలుపుతుందని స్పష్టం చేశారు.కనుక నేటి సమాజంలో మహిళల పట్ల వివక్షను ఎదుర్కోవాలంటే మహిళలు తమ తమ రంగాల్లో రాణించేందుకు కృషి చేయాలని అన్నారు. మహిళలను ప్రోత్సహించడంలో సింగరేణి సంస్థ ఎప్పుడు ముందుంటుందని,సింగరేణి సంస్థ సింగరేణి ఉద్యోగుల భార్యా పిల్లలకే కాకుండా ఏరియాలోని పరిసర గ్రామాల మహిళలకు టైలరింగ్, బ్యూటిషన్,మగ్గం వర్క్, ఫ్యాషన్ డిజైనింగ్,డ్రైవింగ్, కంప్యూటర్ వంటి వృత్తి శిక్షణ తరగతులును సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో అందించడం జరుగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా మహిళలకు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆద్యంతం ఆకట్టుకున్నాయి. అనంతరం మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించుకున్న ఆటల పోటీలలో గెలుపొందిన మహిళలకు బహుమతి ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో మందమరి ఏరియా ఏఐటీయూసీ బ్రాంచ్ జాయింట్ సెక్రెటరీ కంది శ్రీనివాస్, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్,డివై పిఎం ఎండి ఆసిఫ్,సంక్షేమాధికారులు సందీప్,రవి కుమార్, రవళి, కార్యాలయ సూపరింటెండెంట్ రాజలింగు,మహిళలు,మహిళా ఉద్యోగినిలు,లేడీస్ క్లబ్ మెంబర్స్,సేవా సమితి సభ్యులు, ఫ్యాకల్టీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకున్న మాజీ ఎంపీపీ



**చేగుంట,మార్చి 08 (సూర్యరేఖ)** చేగుంట మండల పట్టణ కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చేగుంట మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్,వారి సతీమణి పుష్పలత తో కలిసి గ్రామపంచాయతీలో మహిళా సపాయి కార్మికులను కుటుంబ సమేతంగా శాలువా కప్పి సన్మానించి చీర కానుకగా ఇచ్చినారు.అనంతరం మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్ మాట్లాడు తూ... అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రతి సంవత్సరం మా చేరి మీద జరుపుకుంటారు. ఈ దినోత్సవం ప్రపంచవ్యాప్తంగా మహిళల హక్కులు సమానత్వం, స్వేచ్ఛను ప్రోత్సహించడానికి జరుపబడుతుందని అన్నారు.ఇది మొదటగా 1911లో అమెరికాలోని న్యూయార్కనగరంలో మహిళా కార్మికులు తమ హక్కుల కోసం నిరసన ప్రదర్శనలు చేశారు.ఆ తర్వాత 1914లో రష్యాలో మహిళా దినోత్సవం జరుపబడింది.అది ఈనాడు అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా జరుపబడుతుంది.ప్రపంచవ్యాప్తంగా మహిళలు తమ హక్కులు స్వేచ్ఛ,సమాజం కోసం పోరాడుతున్నారు.ఈ దినోత్సవం మహిళల సాధించిన విజయాలను గుర్తించడానికి వారి పోరాటాన్ని గౌరవించడానికి జరపబడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది తలారి లింగం,గడ్డమీద సత్యనారాయణ, సపాయి కార్మికులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాలలో పురుషులకు దీటుగా రాణిస్తున్నారు

**అంజనీపుత్ర సంస్థ చైర్మన్ గుర్రాల శ్రీధర్**



**మంచిర్యాల,మార్చి 08(సూర్యరేఖ)** స్త్రీ,అమ్మగా,చెల్లిగా,అక్కగా ఇలా ఎన్నో పాత్రలు సమర్థవంతంగా పోషిస్తూ సామాజిక,రాజకీయ, ఆర్థిక,శాస్త్ర సాంకేతిక రంగాలలో సమాన అవకాశాలు సాధిస్తూ అన్ని రంగాలలో పురుషులకు దీటుగా రాణిస్తున్నారని అంజనేపుత్ర రియల్ సంస్థ చైర్మన్ గుర్రాల శ్రీధర్,ఎండీ పిల్లి రవి పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని చున్నం బట్టి వాడలో సంస్థ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ...అమ్మగా,ఆలిగా, పోరాట జ్వాలవై,ఆశయాల బాటవై,ఈ సృష్టికి మూలమై,మానవుడి మనుగడకు ప్రాణమై, అన్నిట్ల సగభాగమై,ఆదేరువై,ఆధరణై,అనునిత్యం అండగా ఉంటున్న ఆడబిడ్డలందరూ అన్ని రంగాల్లో రాణించాలన్నారు.మహిళలు ఎందులోనూ తక్కువ కాదని,మహిళలు అన్ని రంగాల్లో రాణించి, సమానత్వం,సాధికారత సాధించేలా ముందుకు నడవాలనీ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అంజనీ పుత్ర సంస్థడైరెక్టర్,లు,మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

## టీఎన్జీవో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు..



**మంచిర్యాల టౌన్,మార్చి 08(సూర్యరేఖ)**దఅంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి ఆద్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు.టీఎన్జీవో భవన్ లో శనివారం నిర్వహించిన వేడుకల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అదిలాబాద్ జాయింట్ కలెక్టర్ శ్యామల దేవి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వేడుకలలో మహిళా జిల్లా నాయకులు కేజియారాణి,సునీత,పద్మలత ఆధ్వర్యంలో జిల్లాలోని మహిళ ఉద్యోగులు ఘనంగా ఆటపాటలతో ఉత్సాహంగా వేడుకలలో పాల్గొన్నారు.ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన జాయింట్ కలెక్టర్ శ్యామలాదేవి మాట్లాడుతూ... స్త్రీలు అన్ని రంగాలలో ముందుండాలని,పురుషులతో సమానంగా అవకాశాలు పొందాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి మాట్లాడుతు స్త్రీ లేనిదే జననం,గమనం లేదని అన్నారు.అమ్మగా,ఆలిగా,పోరాట జ్వాలవై, ఆశయాల బాటవై,ఈ సృష్టికి మూలమై,మానవుడి మనుగడకు ప్రాణమై,అన్నిట్ల సగభాగమై,ఆదేరువై, ఆధరణై,అనునిత్యం అండగా ఉంటున్న ఆడబిడ్డలందరూ అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ఈ సృష్టిలో అన్నిటికీ మూలమైనది స్త్రీ మాత్రమేనని, సమాజంలో స్త్రీలను ప్రతి ఒక్కరు గౌరవించాలని కోరారు.ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో టీఎన్జీవో మంచిర్యాల జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్,కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య,టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అసోసియేట్ అద్యక్షులు శ్రీపతి బాపురావు,కోశాధికారి ఏ.సతీష్ కుమార్,ఉపాధ్యక్షులు కేజియా రాణి,శ్రీనివాస్,రామ్ కుమార్,తిరుపతి, అంజయ్య,నరేందర్ సంయుక్త కార్యదర్శిలు సునీత,పద్మలత, ప్రభు, రవికిరణ్, పబ్లిసిటీ సెక్రటరీ యూసఫ్,ఆర్గనైజింగ్ సెక్రెటరీ శ్రావణ్,మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్,కార్యదర్శి అజయ్,మందమర్రి యూనిట్ అద్యక్షులు సుమన్,బెల్లంపల్లి యూనిట్ అధ్యక్షులు వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష..



**కామారెడ్డి,మార్చి08(సూర్యరేఖ)** సోమవారం మధ్యాహ్నం రెండు గంటలకు కామారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో అన్ని విభాగాల అధికారులతో కామారెడ్డి శాసనసభ్యులు కటిపల్లి వెంకట రమణారెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది.కామారెడ్డి మున్సిపల్ కౌన్సిల్లోని అన్ని మున్సిపల్ కౌన్సిల్ అధికారులు టౌన్ ప్లానింగ్ ఆఫీసర్,సిబ్బంది ఇంజనీరింగ్ సిబ్బంది,పారిశుద్ధ్యం జవాన్లు,ప్రతి పారిశుద్ధ కార్మికులు,యూనియన్ నాయకులు,వాటర్ వర్క్స్, వాటర్ మ్యాన్స్,వాటర్ వర్కర్ రెవెన్యూ ఇన్స్పెక్టర్, సిబ్బంది,బిల్ కలెక్టర్లు,ఎలక్ట్రికల్ సివిల్ మెకానిక్, అన్ని రిజిస్టర్ మున్సిపల్ కాంట్రాక్టర్లు,లైసెన్సు పొందిన ఇంజనీరు,దైబజార్ కాంట్రాక్టర్లు,హోల్డింగ్ ఏజెన్సీలతో మధ్యాహ్నం రెండు గంటలకు కామారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో వారి విభాగాల వివరానాత్మక సమాచారంతో సమన్వయ సమావేశానికి హాజరుకావాలని శాసనసభ్యులు వెంకట రమణారెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.మొదట 2 గంటల నుండి 3 గంటల వరకు పారిశుద్ధ కార్మికులు,నీటి కార్మికులు,యూనియన్ నాయకులతో సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## మహిళా దినోత్సవం ఉపాధ్యాయులకు స్పెషల్ క్యాజువల్ లీవ్ ఇవ్వరా తపస్



**చేగుంట,మార్చి 08(సూర్యరేఖ)**తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మెదక్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జిడ్డు ఎల్లం,చల్లా లక్ష్మణ్ చేగుంటలో విలేకరులతో మాట్లాడుతూ... గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని స్పెషల్ క్యాజువల్ సెలువు ఇవ్వకపోవడం బాధాకరమని వారన్నారు. మహిళా దినోత్సవం కూడా వారి చేత విధులు నిర్వహించాలని ఆదేశించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని వారు అన్నారు. గురుకులాల పాఠశాలల సమయపాలన కూడా ప్రభుత్వ పాఠశాలల మాదిరిగా ఉండాలని,మహిళలకు నైట్ కేర్ టేకర్ విధుల నుండి మినహాయింపు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా బాధ్యులు మాధవరెడ్డి,శ్రీధర్ రెడ్డి, సురేందర్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి రంగంలో మహిళలు పురుషులతో సమానంగా పోటీపడాలి

**కార్పొరేటర్ బన్నాల గీత**

**చిల్కానగర్ లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు**



**ఉప్పల్,మార్చి08(సూర్యరేఖ)** చిల్కానగర్ డివిజన్లోని బ్యాంక్ కాలనీలో చైల్డ్ వికాస్ ఫౌండేషన్ ఎన్జీవో ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ మాజీ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ పాల్గొన్నారు.అనంతరం మహిళా దినోత్సవ సందర్భంగా కేక్ కట్ చేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం మాట్లాడుతూ... మహిళా సాధికారతతోనే ఏ రాష్ట్రమైనా దేశమైనా అభివృద్ధి చెందుతుందని,మహిళలు,పురుషులతో పోటీ పడుతూ అన్ని రంగాల్లో ముందుకు సాగాలని పేర్కొన్నారు.జిహెచ్ఎంసి కార్పొరేషన్ లో 78 మంది కార్పొరేటర్లు మహిళలే ఉన్నారని,14 మంది అడిషనల్ కమిషనర్లుగా మహిళలే ఉన్నారని, జిహెచ్ఎంసి పారిశుధ్య కార్మికుల్లో 18 వేల మంది పైగా మహిళలే ఉన్నారని గుర్తు చేశారు.అనంతరం ఎన్జీవో లో పనిచేసే మహిళలకు శాలువాతో సత్కరించి మహిళలకు బహుమతులు అందజేశారు

## చేగుంట మండల ఎమ్మార్పీఎస్ నాయకులు కొలుపుల రామస్వామి ఆధ్వర్యంలో డప్పుల ప్రదర్శన..



**చేగుంట,మార్చి 08(సూర్యరేఖ)** మెదక్ జిల్లా చేగుంట పట్టణ కేంద్రంలో హెడ్ క్వార్టర్స్ లో ఎమ్మార్పీఎస్ చేగుంట మండల అధ్యక్షులు కొలుపుల రామస్వామి ఆధ్వర్యంలో డప్పుల ప్రదర్శన చేయడం జరిగింది.ఏబిసిడి వరికరణ అమలు చేసే విషయంలో కొన్ని అవకతవకలు జరుగుతున్నాయి.అవి సరైన మార్గంలో సవరణలు చేసి మాకు 11% మాదిగలకు వచ్చే విధంగా వర్గీకరణ జరగాలని,అందులోనే నాలుగు గ్రూపులుగా ఏబిసిడిగా వర్గీకరణ చేయాలని మాదిగలకు రెండు మంత్రి పదవులు రావాలని డిమాండ్ శనివారం ప్రభుత్వం మీద నిరసన తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మద్దూరు కృష్ణ మాదిగ,రాష్ట్ర నాయకులు భక్త సాయిబాబా,మండల కోశాధికారి కొలుపుల రామస్వామి మాదిగ,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు లీల రాములు మాదిగ,మండల ఉపాధ్యక్షులు మాందాపురం,చిన్న ఎల్లం మండల కార్యదర్శి సిలిమామిడి,గ్రామకం అధ్యక్షులు వీర పట్నం వెల్దాం సంజీవులు,కర్రె మల్లేశం,కన్యారం, తదితరులు పాల్గొన్నారు.


## బోనాల గ్రామంలో సిసి రోడ్డు పనులు ప్రారంభం..



**చేగుంట,మార్చి 08(సూర్యరేఖ)** చేగుంట మండలం బోనాల కొండాపూర్ గ్రామంలో దుబ్బాక నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక చొరవతో వారి ఆదేశాల మేరకు " 15 లక్షల నిధులతో" సీసీ రోడ్డు పనులు చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బెగరి రమేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రంగమ్మ గోపాల్ రెడ్డి, గ్రామ తాజా మాజీ ఉపసర్పంచ్ తోట రమేష్ గుప్త,శ్రీకాంత్ రెడ్డి,సీసీ రోడ్ కాంట్రాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, మహిపాల్,నర్సింలు,ప్రభాకర్,బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

# యువజ్యోతి యూత్ అండ్ స్పోర్ట్స్ మహిళా వాక్తాన్ కార్యక్రమం






**యువభారత్ యువ ఉత్సవ్ కేంద్ర మంత్రుల శాఖ ఆధ్వర్యంలో మహిళలకి వాక్తాన్ కార్యక్రమం..**

**రామాయంపేట,మార్చి 08(సూర్యరేఖ)** ప్రపంచ మహిళా దినోత్సవం,కేంద్ర యువజన సర్వీసులు క్రీడల అవగాహన ఉపాధి శాఖ ఆధ్వర్యంలో 9 నుండి 11 వ తేదీ వరకు యువ ఉత్సవ్ యువభారత్ అనే కార్యక్రమాలను జిల్లా నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు యూత్ కోఆర్డినేటర్ సత్యనారాయణ ఒక ప్రకటన తెలిపారు.రామాయంపేట స్థానిక యువజ్యోతి యూత్ అండ్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో 100 మంది మహిళ యూత్ కార్యక్రమంలో వాక్ తాన్ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు కోఆర్డినేటర్ సత్యనారాయణ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఉదయం 8 గంటల నుండి సుమారు రెండు కిలోమీటర్లు మార్కెట్ యార్డ్ నుండి పోలీస్ స్టేషన్ వరకు 100 మంది మహిళ యూత్ యువతులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమానికి యువజనులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని,ప్రజల్లో శక్తిసామర్థ్యాలకు యువభారత్ నుండి జరిగే కార్యక్రమాలు ఆరోగ్యం, అవగాహన స్ఫూర్తిని కలిగించడానికి సహకరించాలని ఆయన కోరారు.అలాగే మెదక్ డిగ్రీ కాలేజ్ లో 11 వ తారీఖున జరిగే ఇవ్వోచ్చావ్ కార్యక్రమంలో 19 నుండి 29 వరకు మహిళలు యువతులు సైన్స్ ఫెయిర్,సాంస్కృతిక వత్తుత్వ్యాసాలకు రచన పోటీలకు పాల్గొనడానికి తమ పేర్లు నమోదు చేసుకోవడానికి 9000752850 ఫోన్ లో పేర్లు నమోదు చేసుకోగలరు అని ఆయన తెలిపారు.

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు టిఫిన్ బాక్సుల పంపిణీ





**మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్న సీనియర్ మహిళ పరిశుద్ధ కార్మికురాలికి ఘనంగా సన్మానం..**

**రామాయంపేట,మార్చి 08 (సూర్యరేఖ)** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మెదక్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శనివారం నాడు రామాయంపేట పట్టణంలో ఉన్న మున్సిపల్ కార్యాలయంలో పని చేస్తున్న సీనియర్ మహిళ పరిశుద్ధ కార్మికురాలికి సన్మానం...అలాగే 18 మంది మహిళా పరిశుద్ధ కార్మికురాళ్లకు వారి సేవలకు గుర్తింపుగా స్టీల్ టిఫిన్ బాక్స్ ల పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో జిల్లా శాఖ అధ్యక్షుడు ఏలేటి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు టిఫిన్ బాక్సులను అందజేస్తున్నట్లు తెలిపారు. మున్సిపల్ మాజీ కౌన్సిలర్ దెమె యాదగిరి మాట్లాడుతూ అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం అన్ని రకాల చర్య లు చేపడుతుందనీ తెలిపారు. గతంలో తాను కూడా వార్డు సభ్యునిగా, కౌన్సిలర్ గా ఉన్న సమయంలో పేదలకు సేవా కార్యక్రమం ద్వారా ఆదుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు,రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కోశాధికారి డి.జి.శ్రీనివాస శర్మ,వైద్య శిబిరాల నిర్వాహన చైర్మన్ దామోదర్ రావు,రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు మద్దెల సత్యం,మద్దెల రమేష్,పాతూరు సిద్ధ రాములు,దారం రమేష్, సతీష్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్య సంరక్షణే ప్రభుత్వ లక్ష్యం..





**నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించాలి..**
**సరిపడా మందుల నిల్వలు అందుబాటులో ఉండాలి..**
**కొల్చారం మండలం రంగంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ..**
**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**కొల్చారం,మార్చి08(సూర్యరేఖ)** ప్రజల ఆరోగ్య సంరక్షణే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.శనివారం కొల్చారం మండలం రంగంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలోని ఓపీ వార్డు,ఐపీ వార్డు,ఏఎన్సీ క్లినిక్ ను సందర్శించి,ఆరోగ్య కేంద్రంలో రోగులకు అందిస్తున్న వైద్య సదుపాయాలు, రోగుల వివరాల గురించి, వైద్యులు, నర్సులు,సిబ్బంది హాజరును అడిగి తెలుసుకున్నారు.అలాగే రోగులతో మాట్లాడి వారి ఆరోగ్యం గురించి ఆరా తీశారు. ఆరోగ్య కేంద్రంలో ఎప్పుడు చేరారు.? ఏం అయ్యింది.? ఆరోగ్య పరిస్థితి ఇప్పుడు ఎలా ఉంది.? కేంద్రంలో అందించే భోజనం ఎలా ఉంది.? మందులు సమయానుగుణంగా వేస్తున్నారా.? టెస్టులకు వచ్చి ఎంతసేపు అవుతుంది.? అని అడుగగా..ఆరోగ్యం చాలా విలువైందని,ఎంతో జాగ్రత్తగా కాపాడుకోవాలని రోగులకు సూచించారు.తదుపరి ఆరోగ్య కేంద్రం పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతిరోజూ ఫాగింగ్ చేయించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అదే విధంగా వైద్యులు, నర్సులు,సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్ లను,ఓపీ,ఐపీ రిజిస్టర్లను,మందుల నిల్వల రిజిస్టర్ లను పరిశీలించి,రక్త నమూనాలను అధిక సంఖ్యలో సేకరించి,వాటి రిపోర్ట్ లను సకాలంలో అందించాలని,ఓపీ సేవలను మరింతగా పెంచేందుకు కృషి చేయాలన్నారు. యాంటీబయోటిక్స్,పాము కాటు మందులు,తదితర ఔషధ నిల్వలను సరిపడా అందుబాటులో ఉంచాలని,రోగులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన వైద్యం అందించాలని వైద్యులు, నర్సులకు సూచించారు.ఈ తనిఖీలో సంబంధిత అధికారులు, వైద్యులు, నర్సులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా పోలీసుల సేవలు మరువలేనివి..

**సీఐ రామన్.**




**కామారెడ్డి,మార్చి 08( సూర్యరేఖ)** విధి నిర్వహణలో భాగంగా మగవారితో సమానంగా పాల్గొంటున్న మహిళ పోలీసుల సేవలు అభినందనీయమని కామారెడ్డి రూరల్ సీఐ రామన్ అన్నారు.శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా దేవునిపల్లి పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న మహిళా సిబ్బందిని సిఐ సన్మానించారు. వారి సేవలను కొనియాడారు.ఈ సన్మాన కార్యక్రమంలో మహిళా పోలీసులు శిరీష,భార్గవి, స్నేహ, రాజేశ్వరి,మాధురి,చంద్రకళ,ప్రియా,లను సన్మానించారు.ఈ కార్యక్రమంలో దేవునిపల్లి ఎస్సై రాజు,పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ఆకారపు అరుణ్ పటేల్



**ఉప్పల్,మార్చి 08 (సూర్యరేఖ)** ఉప్పల్ నియోజకవర్గం హబ్సిగూడ డివిజన్ నవరంగ్ గూడకి చెందిన కాంగ్రెస్ నాయకులు నవీన్ తల్లి ఒగ్గు సుజాత అకాల మరణం చెందారు.విషయం తెలుసుకున్న ఉప్పల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్,సుజాత భౌతిక కాయానికి నివాళులర్పించి,వారి కుటుంబానికి కుటుంబంకి అండగా ఉంటానని ధైర్యాన్నిచ్చి ఆర్థిక సాయం అందజేశారు.ఈ సందర్భంగా అరుణ్ పటేల్ మాట్లాడుతూ...ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డితో మాట్లాడి వారి కుటుంబానికి ఉద్యోగం ఇపిస్తానని మాట ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో హబ్సిగూడ డివిజన్ నాయకులు సురేష్,లక్ష్మి,పాషా,సుమిత్,సాయి కాలనీ వాసులు పాల్గొన్నారు.

## హెల్త్ క్యాంపుల ఏర్పాటుపై.. మెదక్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ సమీక్ష



**రామాయంపేట,మార్చి 08(సూర్యరేఖ)** జిల్లాలోనీ తూప్రాన్ మండలంలో ఉచిత ఆరోగ్య శిబిరాల నిర్వహణపై రెడ్క్రాస్ సొసైటీ జిల్లా శాఖ రాష్ట్ర ప్రధాన కార్యదర్శితో సమావేశమైంది.ఈ మేరకు ఇండియన్ రెడ్ సొసైటీ సొసైటీ రాష్ట్ర నాయకుడు సింగం శ్రీనివాస రావు,జిల్లా చైర్మన్ ఏలేటి రాజశేఖర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి సుభాష్ చంద్రబోస్ ల ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ తో రెండు గంటలపాటు సమీక్ష సమావేశం నిర్వహించారు.సుమారు రూ.8 లక్షల విలువైన ఖర్చుతో వైద్య శిబిరాలను ఏర్పాటు చేసేలా ప్రణాళిక రూపొందించారు.వి.ఎస్.టి సంస్థ సౌజన్యంతో తూప్రాన్ మండలంలోని మూడు గ్రామాలు ఎంచుకొని రెండు వేల మంది రోగులకు ఉచిత వైద్య సేవలు అందించే వీలుగా ఈ శిబిరాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.ఈ సమావేశంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు దీమ్ యాదగిరి,మెట్టు యాదగిరి,మద్దెల రమేష్,మద్దెల సత్యం,తదితరులు ఉన్నారు.

## అభయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 5కే రన్

**ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**





**ఉప్పల్,మార్చి 08 (సూర్యరేఖ)** అభయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళ దినోత్సవం సందర్భంగా ఏఎమ్ఆర్ ప్లానెట్ నుండి జరిగిన 5కె రన్ లో ముఖ్య అతిథిగా హాజరై ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... సమాజంలో మహిళలు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు.మగవారికి దీటుగా అన్ని రంగాల్లో రాణిస్తూ దేశాభివృద్ధిలో భాగస్వాములవ్వడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో మీర్ పేట హౌసింగ్ బోర్డుకాలనీ డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్,బీఆర్ఎస్ పార్టీ నాయకులు మహేష్ గౌడ్,అభయ ఫౌండేషన్ చైర్మెన్ ఉషా తదితరులు పాల్గొన్నారు.

# చిన్న ఘనాపూర్ పాఠశాలలో పీఎం శ్రీ పథకం ప్రారంభం






**విద్యార్థులకు ఐడి కార్డులు అందజేసిన ఉపాధ్యాయులు..**

**కొల్చారం,మార్చి 08 (సూర్యరేఖ)**దమెదక్ జిల్లా కొల్చారం మండలం చిన్నఘనాపూర్ పాఠశాలలో ప్రీ ప్రైమరీ తరగతులను మండల విద్యాధికారి శ్రీ సత్యనారాయణరావు ప్రారంభించారు. అదేవిధంగా విద్యార్థినీ విద్యార్థులకు ఐ.డి కార్డులను అందచేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ...జిల్లాలో మరి పాఠశాలలు నాలుగు మాత్రమే ఉన్నాయని,అందులో చిన్న ఘనపూర్ పాఠశాల ఎంపిక కావడం జరిగింది. ఈ పాఠశాలలో ఈ సంవత్సరం నుండి విద్యార్థులకు ఎల్కేజీ యూకేజీ తరగతి గదులు విద్యాబోధన జరుగుతుంది. కాబట్టి గ్రామంలో ఉన్నటువంటి ఎల్కేజీ యూకేజీ విద్యార్థుల విద్యార్థులని ప్రవేటు పాఠశాలలకు పంపించకుండా మన గ్రామంలో ఉన్నటువంటి ప్రాథమిక పాఠశాలకు పంపించాలని తెలియజేయడం జరిగింది. అదేవిధంగా పాఠశాలల్లోనే రికార్డులను రిజిస్టర్, లను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్చార్జిగా ప్రధానోపాధ్యాయులు సీతారాం, రమణ,సిఆర్ పి బృందం రాజశేఖర్, సాయి, రాములు, ప్రాథమిక పాఠశాల సిబ్బంది సరిత,ప్రియాంక, ప్రమీల, దివ్య,గ్రామంలోని విద్యార్థులు తల్లిదం్ర డులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్



**ఉప్పల్,మార్చి 08 (సూర్యరేఖ)** ప్రపంచ మహిళా దినోత్సవం పురస్కరించుకొని నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతిసాయి జన్ శేఖర్ ను శనివారం వారి నివాసంలో నాచారం డివిజన్ బీఆర్ఎస్ నాయకులు కలిసి ఘనంగా సత్కరించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాచారం డివిజన్ బీఆర్ఎస్ నాయకులు మేకల ముత్యంరెడ్డి,విటల్ యాదవ్,దాసరి కర్ణ,కట్ట బుచ్చన్నగౌడ్,చంద్రశేఖర్, విష్ణు,కెప్టెన్ కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సమాజత్వంతోనే మహిళ ప్రగతి..

**ముఖ్య అతిథిగా పాల్గొన్న ఓబీసీ వైస్ ప్రెసిడెంట్ బండి ప్రభాకర్ యాదవ్**




**బెల్లంపల్లి,మార్చి 08 (సూర్యరేఖ)** హనుమాన్ బస్తిలో జటాయు కాస్మెటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ బండి మమత లక్ష్మణ్ జటాయు,కాస్మెటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ మొదటి ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మేనేజింగ్ డైరెక్టర్ మత జన్మదినం మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వెళ్లి మమతా లక్ష్మణ్ జన్మదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కటింగ్ శాలువాతో సన్మానించి బస్తీ మహిళలకు చీరల పంపిణీ చేసి మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ. మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్పర్సన్ జక్కుల శ్వేత శ్రీధర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కారుకూరి రామ్ చందర్,మాజీ కౌన్సిలర్ పోలు ఉమాదేవి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోలు శ్రీనివాస్,మేకల శ్రీనివాస్,దాసరి ప్రతాప్,భామండ్ల పెల్లి భరత్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు చిప్ప మనోహర్,బస్తీ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది. అనంతరం జటాయు కాస్మిటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ మమతా లక్ష్మణ్ టిపిసిసిఓబిసి స్టేట్ వైస్ చైర్మన్ బండి ప్రభాకర్ యాదవ్ ని శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళలు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 250 గ్రాముల అల్ప జోలం పట్టివేత..



**కామారెడ్డి మార్చి 08(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గం సదాశివనగర్ మండలం బొంపల్లి గ్రామానికి చెందిన సురేష్ గౌడ్ అల్పజూలంనో ముగ్గురికి విక్రయిస్తుండగా వారిని ఎక్సైజ్ శాఖ అధికారులు కామారెడ్డిలో పట్టుకున్నారు. వారి నుంచి బైక్ స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ శాఖ పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ స్వప్న,ఎస్సై రాంకుమార్,విక్రమ్ గౌడ్ తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు హాజరైన రజితపరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్,మార్చి 08 (సూర్యరేఖ)** ఉప్పల్ డివిజన్ లోని పలు కాలనీల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. టీవీ కాలనీ,ఉప్పల్ బాగాయత్ లో జరిగిన వేడుకలలో రజితపరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...మహిళలు అన్ని రంగాల్లో ముందుండి దేశాభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. మహిళలకు రిజర్వేషన్ కేటాయించిన 32 శాతాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పలు రకాల పోటీలలో ప్రతిభ కనబర్చిన మహిళలకు బహుమతులను అందచేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ భాగాయత్ అసోసియేషన్,టీవీ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి పథకం నిరంతర ప్రక్రియ..

**పాక జ్ఞానేశ్వరి**



**కామారెడ్డి,మార్చి 08 (సూర్యరేఖ)** ఇందిరా మహిళా శక్తి పథకం నిరంతర ప్రక్రియ అని కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు పాక జ్ఞానేశ్వరి అన్నారు అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని తెలంగాణ ఆడబిడ్డలందరికీ మహిళా శుభాకాంక్షలు తెలిపారు. మహిళల కోసం తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో పథకాలు పెట్టిందని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న తలంపుతోనే వారిని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే కార్యక్రమాలను అమలుపరుస్తుందని ఆమె అన్నారు. మహిళా శక్తి కార్యక్రమం ద్వారా 17 రకాల వ్యాపారాలను గుర్తించి మహిళా సంఘాలను శిక్షణ ఇస్తున్నారని ఆమె అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఆర్థిక వసూలు బాటు ఆర్థిక ఎదుగుదలా వంటి కార్యక్రమాలు చేపట్టి మహిళలకు సపోర్ట్ చేస్తుందని, రానున్న రోజుల్లో మహిళలకు మరిన్ని కార్యక్రమాలు చేపట్టబోతుందని ఆమె గుర్తు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ,షబ్బీర్ అలీ నాయకత్వంలో కామారెడ్డి నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నాను అని ఆమె అన్నారు.

## స్త్రీగా పుట్టడం అదృష్టంగా భావిస్తున్న.

**స్త్రీ అనుకుంటే ఏదైనా సాధిస్తుంది...**

**సృజన.ట్రయిని ఎస్సై..**




**రామాయంపేట,మార్చి 08 (సూర్యరేఖ)** స్త్రీగా పుట్టడం అదృష్టంగా భావిస్తున్నానని ట్రెయినీ ఎస్సై సృజన అన్నారు. అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా అమే మాట్లాడుతూ...నేడు పురుషులతో పాటు అన్ని రంగాల్లో మహిళలు రాణిస్తున్నారని అలాగే పోటీ పడుతున్నారని పేర్కొన్నారు. చాలా రంగాల్లో మహిళలు ముందుంటున్నారని అన్నారు. ప్రస్తుత కాలంలో ఏ రంగాల్లో అయినా మహిళలు రాణిస్తున్నారని అద్భుత విజయాలు సాధిస్తున్నారని అన్నారు. మహిళలు పురుషులకంటే ఆత్మస్థైర్యంగా శక్తివంతంగా తయారయ్యారని తెలిపారు. ముఖ్యంగా తల్లిదండ్రులు ఆడపిల్ల పుట్టగానే చిన్నచూపు చూడకుండా వారిని కూడా పురుషులతో సమానంగా పెంచి ఉన్నత చదువులు చదివిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. తొందరపడి ఆడపిల్లలను చదివిన మధ్యలో ఆపేసి పెళ్లిళ్లు చేయడం వల్ల అనేక ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఉంటుందన్నారు. అప్పుడు తిరిగి ఆ సమస్య తల్లిదండ్రులకు వస్తుందన్నారు. అలా కాకుండా ఆడపిల్లను ఉన్నత చదువులు చదివించి మంచి ఉద్యోగం సంపాదించే వరకు పెంచితే వారికి భవిష్యత్తు ఎంతో ఉంటుందని, జీవితాంతం సుఖ సంతోషాలతో మెట్టిన ఇంట్లో కూడా ఉంటుందని అన్నారు. దేశంలో నేడు మహిళలకు అన్ని రంగాల్లో అవకాశాలు వస్తున్నాయని,ఇది మహిళల యొక్క శక్తి సామర్థ్యాలు గుర్తించడం వల్లనే జరుగుతుందన్నారు. ఆడవారు ఉద్యోగాలనే కాకుండా స్వచ్ఛందంగా పలు వ్యాపార వాణిజ్య సంస్థలు,స్వయం ఉపాధి రంగాల్లో ఎంతో రాణిస్తున్నారని అన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు..



**ఇబ్రహింపట్నం,మార్చి 08(సూర్యరేఖ)**మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో గ్రామ పంచాయతి మహిళ సిబ్బందిని మాజీ సర్పంచ్ కంగ్రాట్స్ వర్ధన్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మహిళలు అన్ని రంగాల్లో పురోగతి సాధించి ముందుండాలి,మహిళలకు సమాజంలో అత్యున్నత గౌరవ మర్యాదలు ఇచ్చినప్పుడే అసలైన సమాజాభివృద్ధి జరిగినట్టు అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ కార్యక్రమాలలో మహిళలకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చి వాళ్ల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహింపట్నం మార్కెట్ కమిటీ సభ్యులు సాతిరి ఎల్లేశ్,మాజీ సర్పంచ్ అనంగళ్ల యాదయ్య,మాజి ఎంపిటిసి సభ్యులు కావలి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బుట్టి కృష్ణ, గుడ్డిమల్ల చంద్రయ్య,నూకం బాలరాజు,వస్పరి కుమార్,పాండాల శ్రీనివాస్,బత్తుల రవీందర్, ఉదావత్ మత్రు నాయక్,గ్రామ పంచాయతి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ మినీ శిల్పారామంలో అలరించిన భరతనాట్య నృత్య ప్రదర్శన,కర్ణాటకగాత్రకచేరి






**ఉప్పల్,మార్చి 08 (సూర్యరేఖ)** ఉప్పల్ మినీ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం సాయంత్రం చారుకేశి ఫైన్ ఆర్ట్స్ గురువులు,శిష్య బృందం వారు భరతనాట్యం కోలాటం,కర్ణాటక గాత్ర కచేరి నిర్వహించారు. భరత నాట్య ప్రదర్శనలో పుష్పాంజలి,మల్లరి,కోలాటం,శ్రీ రాఘవం, తులసీదాస్ భజన,తిల్లాన అంశాల ను నిత్యశ్రీ, లోహిత,ధనుష్క,అక్షర,నవరత్న,ఆముక్తరెడ్డి, రుహిక,అద్వైత మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు. కర్ణాటక గాత్ర కచేరీలో రామకోదండ రామ,గణేశా, చక్కని తల్లికి, నగుమోము,పలుకే బంగారమయేహ్న,ముద్దుగారే యశోద,కృతులను వంశిక,వర్ణిక, మోక్ష శ్రీ, వైష్ణవి,సంవిక,సుహానా,లక్షిత, గురువులు స్వర్ణ మంగళంపల్లి కచేరి అందరిని ఆకట్టుకున్నవి.

## భార్యను సన్మానించిన బిజెపి నేత ఏమాజి



**బెల్లంపల్లి,మార్చి 08 (సూర్యరేఖ)** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,జడ్పీటిసి ఫోరం మాజీ రాష్ట్ర అధ్యక్షులు కొయ్యల ఏమాజి తన భార్య లలితను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనేక కార్యక్రమాల్లో పాల్గొంటూ తమ కుటుంబంలో ఉన్న వారిని మాత్రం పట్టించుకోరు. తమ కుటుంబ సభ్యులను భార్య, తల్లీ,పిల్లల్ని పట్టించుకోరు. సమాజానికి మెసేజ్ ఇవ్వాలనే ఉద్దేశంతో తన భార్యను సన్మాణించినట్లు కొయ్యల ఏమాజి తెలిపారు. ఆయన భార్య లలిత రామకృష్ణపూర్ ఎస్.ఐగా విధులు నిర్వహిస్తున్నారు.

## ఆలయానికి భారీ విరాళం అందజేసిన తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా..



**శివంపేట,మార్చి 08 (సూర్యరేఖ)** శివంపేట మండలం పెద్ద గొట్టుముక్కల గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న పెద్దమ్మ తల్లి ఆలయానికి తన వంతు సాయంగా ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి సభ్యులు పబ్బ మహేష్ గుప్తా సందర్శించారు. అనంతరం రూ. 1,11,000 లక్షలు ఇస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఉప సర్పంచ్ నవీన్,పెద్ద గొట్టి ముక్ల ముదిరాజ్,సంఘం సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# మహిళలే ఈ సృష్టికి మూలం.. స్త్రీలు అన్ని రంగాలలో రాణించాలి..





## ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్,మార్చి 08(సూర్యరేఖ)** హబ్సిగూడ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రామంతపూర్ లోని ఎస్ వి ఎల్ఎం గ్రాండ్ హోటల్లో జరిగిన మహిళా దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మహిళా దినోత్సవం సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని మహిళ సోదరీమణులు అందరికి శుభాకాంక్షలు తెలిపారు. స్త్రీలు అన్ని రంగాల్లో రాణించాలని, విద్యార్థినులు ఇష్టంతో విద్యను అభ్యసిస్తే ఉన్నత శిఖరాలను చేరుకుంటారని అన్నారు.డాక్టర్ బిఆర్.అంబేద్కర్ చాలా గొప్ప పనిచేశారని, భారత రాజ్యాంగంలో మహిళలకు సమాన హక్కులు కల్పించారని అన్నారు.మహిళలందరూ పురుషులతో పోటీ పడుతూ అన్నిరంగాలలో ముందుకు సాగాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మల్కాజ్ గిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఇంఛార్జి రాగిడి లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పసుల ప్రభాకర్ రెడ్డి,మాజీ డివిజన్ అధ్యక్షులు డాక్టర్ బి.వి.చారి,మాజీ ప్రధాన కార్యదర్శి సోమిరెడ్డి,లక్ష్మి నారాయణకైలాష్ పాతి గౌడ్,యాదయ్య, మహిళ సోదరీమణులు సరిత గౌడ్, మాజీ అధ్యక్షురాలు యాదమ్మ, రజిత రెడ్డి, కల్పన రెడ్డి ,లక్ష్మి,బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు హాజరైన ఉప్పల్ కార్పొరేటర్ మందముల రజిత పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్,మార్చి 08 (సూర్యరేఖ)** ఉప్పల్ నియోజకవర్గం ఏఎస్ రావునగర్ డివిజన్ లో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు ఉప్పల్ కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ...అంతర్జాతీయ మహిళా దినోత్సవం అనేది సామాజిక,ఆర్థిక,సాంస్కృతిక,రాజకీయ విభాగాలలో మహిళల విజయాలను గుర్తించి గౌరవించడానికి వార్షిక ప్రపంచ వేడుక అని పేర్కొన్నారు.ఈ దినోత్సవం అనేక రంగాలలో మహిళల విజయాలను గుర్తించడానికి రూపం సమానత్వం కోసం వాదించడానికి అంకితం చేయబడింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం ఏఎస్ రావునగర్ డివిజన్లోని కాప్రా ఆర్యవైశ్య సంఘం,కాప్రా ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో వాసవి భవన్ లో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకల్లో చెర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవితో కలిసి పాల్గొన్న ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ రజితా పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో చర్లపల్లి డివిజన్ కార్పొరేట్ బోంతు శ్రీదేవి,ఏఎస్ రావునగర్ కార్పొరేటర్ శిరీష రెడ్డి,మౌలాలి కార్పొరేటర్ సునీత యాదవ్,ఆర్యవైశ్య సంఘం మహిళా అధ్యక్షురాలు జి.నాగలక్ష్మి ,జనరల్ సెక్రెటరీ కె.ఉమా కృష్ణవేణి ట్రెజరర్ ఎం.కృష్ణకుమారి,మహిళా సోదరీమణులు భవానీ, శ్రవంతి,సంధ్య,కవిత,సంగీత,కాప్రా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నాగేశ్వరరావు,సెక్రటరీ శ్రీనివాస్, ఈశ్వర రావు, నారాయణ గుప్తా,పెద్ది నాగరాజు,పెద్ది శ్రీనివాస్,రవి ప్రకాష్,శ్రీనివాసరావు,కాంగ్రెస్ నాయకులు మేడ్చల్ మల్కాజిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విట్టల్ నాయక్,అంజి రెడ్డి,పెద్ది నాగరాజు,శ్రీకాంత్ రెడ్డి, అనిల్, శ్రీనివాస్, బాషా,తదితర,నాయకులు పాల్గొన్నారు.

# ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు







**ఉప్పల్,మార్చి 08(సూర్యరేఖ)** అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ మేకల మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో మంజుల, స్వప్న,స్వర్ణలత,రవళి,ల నిర్వహణలో భగాయత్ హెచ్ఎండి ఏఅవుట్ 8 ఎకరాల పార్క్ స్థలంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉప్పల్ నియోజకవర్గ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి,మల్కాజ్గిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి,రాష్ట్ర బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు డాక్టర్ మేకల శిల్పారెడ్డి, ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి, రామంతపూర్ కార్పొరేటర్ శ్రీవాణి వెంకట్రావు, రామంతపూర్ మాజీ కార్పొరేటర్ గంధం జోత్స్న బిఆర్ఎస్ పార్టీ నాయకురాలు కల్పన,లు హాజర య్యారు.ఈ సందర్భంగా నిర్వహించిన వేడుకలలో ఆటల, పాటల, సాంస్కృతిక, కార్య క్రమాల్లో అత్యధిక సంఖ్యలో మహిళలు పాల్గొనడం జరిగింది.ఆటల,పాటల కార్యక్రమా ల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ముఖ్య అతిథుల చేతుల మీదగా తగు బహుమతులు అందజేయడం జరిగిం ది.ఈ వేడుకలలో చిన్నారులు సాంస్కృతిక కార్యక్రమాలతో వీక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నా యి.ఉప్పల్ పోలీస్, వైద్య,మున్సి పల్, శాఖలలో విధులు నిర్వహించే వారిలో ఉత్తమ మొదటి ఇద్దరు మహిళ కానిస్టేబుల్స్,ఉత్తమ మొదటి ఇద్దరు నర్సులు,ఉత్తమ మొదటి ఇద్దరు పారిశుద్ధ కార్మికురాలకు వారి ప్రతిభకు తగు గౌరవాన్ని ఇస్తూ వారిని ఉప్పల్ శాసనసభ్యులు శ్రీ బండారి లక్ష్మా రెడ్డి శాలువతో సన్మానించి తగు బహుమతు లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసోసియే షన్ సభ్యులు వక్కంటి శ్రీనివాసరావు,సంగమేశ్వర్ రెడ్డి, సుభాన్ రెడ్డి,శ్రీధర్ రెడ్డి, శివప్రసాదరావు, అంజిరెడ్డి, వెంకటయ్య, రవీందర్ రెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి, చిరంజీవి, చంద్రశేఖరరావు, బంగ్లా శ్రీనివాస్ రెడ్డి,నరేంద్ర చౌదరి, గణేష్,విష్ణువర్ధన్ రెడ్డి,వినయ్ సాగర్,కోటేశ్వరరావు,అత్యధిక సంఖ్యలో మహిళలు, భగాయత్ వాసులు,వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# సామాజిక,ఆర్థిక సమానత్వంతోనే మహిళల ప్రగతి..

**బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవం**





**బెల్లంపల్లి,మార్చి 08 (సూర్యరేఖ)** మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా ఎదగాలంటే సామాజిక ఆర్థిక అభివృద్ధి సాధించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,మాజీ జడ్పీటిసి కొయ్యల ఏమాజి, మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం బెల్లంపల్లిలోని శిశు మందిర్ పాఠశాలలో బిజెపి ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఏమాజి మాట్లాడుతూ...మహిళలు పురుషులతో సమానంగా అభివృద్ధి చెందితేనే సామాజిక అసమానతలు తొలగుతాయని అన్నారు.పురుష ఆధిక్య సమాజంలో మహిళలు లైంగికంగా, ఆర్థికంగా దోపిడీకి గురవుతున్నారని తెలిపారు.సృష్టికి మూలం మహిళలు అని తెలిపారు.స్త్రీలు అన్ని రంగాల్లో విశేష కృషి చేస్తూ ఉన్నత స్థానాల్లో ఉన్నారని, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము,ఆర్థిక శాఖామంత్రి నిర్మలా సీతారామన్,ఢిల్లీ ముఖ్యమంత్రి గుప్తా,రాష్ట్ర మంత్రి సీతక్క అనేక మంది మహిళలు రాజకీయంగా రాణిస్తున్నారని తెలిపారు.ఈ సందర్భంగా బిజెపి నాయకులు కొయ్యల ఏమాజి,పులగం తిరుపతి, రాజు లాల్ యాదవ్,కోడి రమేష్,అజ్మీరా శ్రీనివాస్, శ్రావణ్ కుమార్,నవీన్ కుమార్, నర్సింగ్,రాజమల్లు, ముదిమడుగుల శ్రీనివాస్ మహిళా ఉపాధ్యాయులను,మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి,బిజెపి మహిళా నాయకురాళ్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కమల, సంగీత, శేతల్, దీపారాణి, స్రవంతి,తదితరులు పాల్గొన్నారు.

## న్యూ హేమనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు..



**హైదరాబాద్,మార్చి 08 (సూర్యరేఖ)** బోడుప్పల్ న్యూహేమానగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కమిటీ హాల్ లో 115 వ అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.మహిళా దినోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ కార్పొరేటర్లు బొమ్మక్ సుగుణ బాలయ్య, దొంతరబోయన మహేశ్వర సాగర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...అంతర్జాతీయ మహిళా దినోత్సవం అనేది సామాజిక,ఆర్థిక, సాంస్కృతిక,రాజకీయ విభాగాలలో మహిళల విజయాలను గుర్తించి గౌరవించడానికి వార్షిక ప్రపంచ వేడుక అని పేర్కొన్నారు.ఈ దినోత్సవం అనేక రంగాలలో మహిళల విజయాలను గుర్తించడానికి రూపం సమానత్వం కోసం వాదించడానికి అంకితం చేయబడిందన్నారు.మహిళా దినోత్సవం పురస్కరించు కొని పారిశుధ్య సిబ్బందిని ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో మన్నే రేవతి, ఈ.రేణుక.జి అరుణ,బి.దివ్య,డాక్టర్ రాజు,కె.రమాదేవి.కనక లక్ష్మి,అరుణ అంపారావు టి.రజనీ.కె.విజయ లక్ష్మి,కె.గాయత్రి, పద్మ,కె.సరోజ,వెన్నెల,అనితా,కాలనీ అధ్యక్షులు రాజేష్ కట్కం,కోశాధికారి వీరన్నచారి,కన్వీనర్ డాక్టర్ రాజు,అడ్వయిజర్ చంద్రమౌళి,కో-కొశాదికారి మోహన్ రావు,అడ్వకేట్ రఘురాం,జాన్సన్,మెక్డోల్ కాలనీ ప్రధాన కార్యదర్శి చిన్న మల్లేష్,తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖ బీసీ సంఘ సేవకులు బండారి గంగాధర్..



**శివంపేట,మార్చి 08 (సూర్యరేఖ)**సంస్కృతిక సారధి చైర్పర్సన్ డాక్టర్ గుమ్మడి వెన్నెల కలిసి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు ప్రజా సంఘ సేవ సేవా రత్న గ్రహీత బండారి గంగాధర్,మాలల హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మల మైసయ్య,లు తెలిపారు.ఈ సందర్భంగా బీసీ నాయకులు బండారి గంగాధర్ మాట్లాడుతూ... ప్రస్తుత సమాజంలో మహిళలు అన్ని రంగాలలో ముందు ఉంటున్నారని,వారు అన్ని రంగాలలో ధైర్య, సాహసాలతో ముందుకు వెళుతూ అనేక విజయాలను సాధిస్తున్నారని తెలిపారు.వారు అనేకమందికి స్ఫూర్తిగా నిలుస్తున్నారని, మనదేశంలోనే ప్రత్యేకంగా మహిళల రక్షణకు ప్రత్యేక చట్టాలు ఉన్నాయని,స్త్రీలను గౌరవించే సాంప్రదాయం భారతదేశంలో ప్రాచీన కాలం నుంచి కొనసాగుతుందని, అంతేకాకుండా భారతదేశంలో స్త్రీ శక్తిని ఒక దైవంగా కూడా పూజిస్తున్నారని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

## పోలీసు వృత్తి అంటే ఒక సామాజిక బాధ్యత సిఐ శశిధర్ రెడ్డి



**మందమర్రి,మార్చి 08(సూర్యరేఖ)** పోలీస్ వృత్తి అంటేనే భయపడే రోజుల నుంచి పోలీసు వృత్తి అంటే ఒక సామాజిక బాధ్యత అనే స్థాయికి తీసుకురావాలని సిఐ శశిధర్ రెడ్డి అన్నారు. శనివారం పట్టణ పోలీస్ స్టేషన్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న మహిళ కానిస్టేబుల్లు సౌజన్య, అశ్విత,హోంగార్డ్ ఉమా,సిబ్బంది జయమ్మ,లను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సిఐ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ...పోలీసు శాఖలో మహిళా పోలీసుల సేవలు అద్భుతమని అన్నారు.ప్రస్తుత సమాజంలో పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని,శాస్త్ర సాంకేతిక రంగాల్లో ప్రగతి వైపు దూసుకుపోతున్నారని తెలిపారు.అన్ని రంగాల్లో రాణిస్తున్న మహిళల సేవలను ఆయన కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎస్సై రాజశేఖర్,అదనపు ఎస్సై శ్రీనివాస్,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కరెంట్ ఎర్త్ కు నీరు అందిస్తున్న లైన్మెన్..



**నిజాంపేట,మార్చి08 (సూర్యరేఖ)**మండల కేంద్రంలో శనివారం వేసవి కాలం కరెంటు పరంగా ఇబ్బందులు తలెత్తకుండా గ్రామంలో ఉన్నటువంటి ట్రాన్స్ఫార్మర్ల వద్ద ఎర్త్ కు నీటిని అందించడం జరుగుతుందని లైన్మెన్ బైరం రమేష్ అన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...ఉన్నత అధికారులు ఆదేశాలు మేరకు ప్రతి గ్రామంలో వేసవికాలంలో కరెంటు పై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ట్రాన్స్ఫార్మర్ల వద్ద ఉన్నటువంటి ఎర్త్ కు నీటిని అందిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మధు,బత్తుల రాములు,లక్ష్మణ్ పాల్గొన్నారు.

సూర్య

ఆదివారం 9 మార్చి 2025

# మహిళా దినోత్సవ సందర్భంగా మున్సిపల్ సిబ్బందికి చీరలు పంపిణీ చేసిన మహాత్మ జ్యోతిరావు పూలే సేవా సంఘం







**అధ్యక్షులు బుర్ర మహేందర్ ముదిరాజ్**

**ఉప్పల్,మార్చి 08 (సూర్యరేఖ)** మహాత్మా జ్యోతిరావు పూలే సేవా సంఘం బుర్ర మహేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మున్సిపల్ సిబ్బందిని ఘనంగా సత్కరించి,చీరలు పంపిణీ చేశారు. రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు ఘనంగా సత్కరించి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే సేవా సంఘం ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తుండడం అభినందనీయమన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలను గౌరవిస్తూ సన్మానించడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు. మహాత్మా జ్యోతిరావు పూలే సేవా సంఘం అధ్యక్షులు బుర్ర మహేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ...తమ సంఘం ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బందిని సత్కరించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో దివిటి మల్లయ్య సాగర్, సబితా,శాంత,పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

# మహిళా దినోత్సవం సందర్భంగా అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు పారిశుద్ధ కార్మికులకు సన్మానం







**నిజాంపేట,మార్చి08(సూర్యరేఖ)**అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని తాజా మాజీ ఉపసర్పంచ్ కొమ్మటబాబు,డిబిఎఫ్,ఎమ్మార్పీఎస్ సంఘాల ఆధ్వర్యంలో శనివారం పారిశుద్ధ కార్మికులు అంగన్వాడీ టీచర్లు,ఆశా వర్కర్లను శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు,పరిశుద్ధ కార్మికులను మహిళా సంఘాల మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ వారిని శాలువాతో సన్మానించుకున్నామని,కరోనా సమయంలో ఆశా వర్కర్లు పారిశుద్ధ కార్మికులు చేసిన సేవలు గొప్పవని అన్నారు. మహిళల కోసం సావిత్రిబాయి పూలే చేసిన త్యాగం గొప్పదని అలాగే చాకలి ఐలమ్మ, వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి దేశానికి రక్షణగా నిలిచారన్నారు అనంతరం మహిళా సంఘాల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా అధ్యక్షులు దుబ్బాసి సంజీవ్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గరుగుల శ్రీనివాస్, హెల్త్ సూపర్వైజర్ ఉజ్వల రాణి, అంగన్వాడీ టీచర్లు రేణుక, మణెమ్మ, దుర్గేశ్వరి, ఆశా వర్కర్లు పారిశుద్ధ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# చనిపోయిన కోళ్లను పంట పొలాల్లో వేస్తున్న కోళ్ల ఫామ్ నిర్వాహకులు






**కోళ్ల వ్యర్థాల వాసనతో రోగాల బారిన పడే అవకాశం..**

**కోళ్ల ఫారం నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు విన్నపం..**

**నిజాంపేట,మార్చి08(సూర్యరేఖ)** మండల పరిధిలోని కాసింపూర్ తండా గ్రామంలో పౌల్ట్రీ ఫామ్ నిర్వాహకులు చనిపోయిన కోళ్లను పంట పొలాలలో వద్ద వేసి తగలబెట్టడంతో గ్రామస్తులకు ఇబ్బందులు కలిగిస్తున్నారని తండావాసులు ఆరోపించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...బ్లడ్ ఫ్లూ నేపథ్యంలో పౌల్ట్రీ ఫామ్ లలో రోజుకు వందల కోళ్ళు చనిపోవడం జరుగుతుందని, పౌల్ట్రీఫామ్ నిర్వాహకులు చనిపోయిన కోళ్లను పంట పొలాల్లో వేయడంతో కోళ్ల వ్యర్థాల వాసనకు గ్రామస్తులు గ్రామంలో ఉండలేకపోతున్నామన్నారు.అలాగే చనిపోయిన కోళ్లను వీధి కుక్కలు గ్రామంలోకి ఎత్తుక రావడం వల్ల గ్రామంలోని ప్రజలు రోగాల బారిన పడే ప్రమాదం ఉందని,చనిపోయిన కోళ్లను గుంత తీసి గుంతలో పూడ్చి పెట్టేలా చూడలే కాని రోడ్లపై చనిపోయిన కోళ్ల వ్యర్థాలను వేయకుండా చూడాలని గ్రామస్తులు ఆవేదన గురయ్యారు.పంట పొలాల్లో చనిపోయిన కోళ్ల వ్యర్థాలను వేస్తున్న నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.కోళ్ల వ్యర్థాల వాసనతో గ్రామంలో వ్యాధులు ప్రభలే అవకాశం ఉందని,ఇట్టి నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారుల కు గ్రామస్తులు కోరారు.ఈ కార్యక్రమంలో తండావాసులు సుభాష్ నాయక్, మున్య నాయక్,బాలు నాయక్, భాస్కర్ నాయక్, ఉమ్లా నాయక్,నరేందర్ నాయక్, సురేష్ నాయక్, రాజేందర్ నాయక్,చింటు నాయక్, తదితరులు ఉన్నారు.

# మహిళలే ఈ సృష్టికి మూలం.. స్త్రీలు అన్ని రంగాలు రాణించాలి..

**ఘనంగా ప్రపంచ మహిళా దినోత్సవం ..**

**తాడిపర్తి గ్రామపంచాయతీ సిబ్బందికి సన్మానం**

**హైదరాబాద్ గ్రీన్ ఫార్మసిటీ సీఐ కృష్ణంరాజు**

**యాచారం,మార్చి8(సూర్యరేఖ)** మహిళలు అన్ని రంగాలలో సాధికారత సాధించినప్పుడే నిజమైన మహిళా దినోత్సవం అని హైదరాబాద్ గ్రీన్ ఫార్మసిటీ సీఐ కృష్ణంరాజు అన్నారు.ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా యాచారం మండలం తాడిపర్తి గ్రామంలో హైదరాబాద్ గ్రీన్ ఫార్మసిటీ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సిబ్బందినీ ఘనంగా సన్మానించి స్వీట్లు పంపిణీ చేసి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం సిఐ మాట్లాడుతూ...మార్పు అనేది ఇంటి నుండే ప్రారంభం కావాలని అన్నారు.విశ్వంలో చాలా గ్రహాలు ఉన్నాయని, భూమి పైన మాత్రమే ప్రాణం ఉన్న జీవులు జీవిస్తున్నాయని, అందులో మానవ జీవితం చాలా ఉత్తమమైందని తెలిపారు.ఆడ,మగాకలిసి ప్రయాణిస్తేనే అర్థం,పరమార్థం,స్త్రీ పురుషులిద్దరు ఒక బండికి జోడేద్దులుగా ప్రయాణం చేసినప్పుడే సమాజంలో ముందుకు వెళ్ళడం జరుగుతుందన్నారు.కుటుంబానికి మూలం కుటుంబంలో ఉన్న మహిళా అని,కుటుంబంలోని ప్రతి విషయంలో మహిళ సమతుల్యత కలిగి ఉంటుందని అన్నారు.కొన్ని ప్రాంతాల్లో నేటికీ మహిళలను తక్కువగా చూడటం జరుగుచున్నదని, ఇప్పుడిప్పుడే మహిళలకు చదువుపరంగా, ఆర్థికపరమైన విషయాలలో సమానంగా అవకాశాలు కల్పించడం జరుగుతుందని అన్నారు. అబ్బాయిలను అమ్మయిలను సమానంగా పెంచాలని, పిల్లలకు విలువలతో కూడిన విషయాలు నేర్పించాలని అన్నారు.కుటుంబం, కుటుంబంలోని బంధాలు,విలువలు మర్చిపోకుండా




ఉన్నప్పుడే సమాజాన్ని కాపాడుకోగలమని అన్నారు. మహిళలు తమ ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలన్నారు. మహిళలు ఏదైన సాధించగలరాని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సై తేజంరెడ్డి,పోలీస్ సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంతర్ రాష్ట్ర దొంగల ముఠా సభ్యుల అరెస్ట్..




**కామారెడ్డి,మార్చి 08(సూర్యరేఖ)** అంతరాష్ట్ర దొంగల ముఠాకు చెందిన ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు కామారెడ్డి పట్టణ సీఐ చంద్రశేఖర్ రెడ్డి మీడియా సమావేశంలో తెలిపారు. శనివారం కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్లో అంతరాష్ట్ర దొంగల ముఠాకి చెందిన ఇద్దరు వ్యక్తుల వివరాలను వెల్లడించారు.మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా నర్సీ పట్టణానికి చెందిన షేక్ ఇమ్రాన్ ఇస్మాయిల్ షేక్ వాజిద్ అనే ఇద్దరు వ్యక్తులు గత మూడు సంవత్సరాల నుండి కామారెడ్డి పట్టణంతో పాటు దేవునిపల్లి పోలీస్ స్టేషన్ ఏరియాలో గల పలు ఇండ్లలో దొంగతనాలు చేస్తున్నారు.దొంగతనం చేసిన సొత్తుని దెగ్లూరు ఏరియాలో వ్యక్తులకు అమ్మేవారిని తెలిపారు.దాదాపు 40 ఇండ్లలో తాళం పగలగొట్టి దొంగతనాలు చేసినట్టుగా వీరు ఒప్పుకున్నట్లు సిఐ తెలిపారు.శనివారం ఉదయం కామారెడ్డికి దొంగతనం చేయు నిమిత్తమై వచ్చిన వీరిని రైల్వే స్టేషన్ ఏరియాలో పట్టుకున్నట్లు సిఐ తెలిపారు.వీరి వద్ద నుంచి దొంగతనం చేసిన ఆభరణాలు రికవరీ చేసి మిగతా వారిపై తదుపరి విచారణ అనంతరం చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ దొంగలను పట్టుకోవడంలో కామారెడ్డి సిసిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,ఎస్ఐ ఉస్మాన్,సిబ్బంది సురేందర్,రవి, గణపతి శ్రవణ్,రాజేందర్,కిషన్,లను పట్టణ సీఐ రూరల్ సీఐ రూరల్ ఎస్సైలు సిబ్బంది కష్టపడి ఆధారాలతో సహా పట్టుకున్నందుకు వీరిని జిల్లా ఎస్పీ ఎస్పీలు అభినందించారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లోను ఇవే ఫలితాలు ఎంపీ ధర్మపురి అరవింద్.




**కామారెడ్డి,మార్చి 08( సూర్యరేఖ)** రాష్ట్రంలో రెండు ఎమ్మెల్సీ స్థానాలను కైవసం చేసుకున్నామని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు.ఎమ్మెల్సీ అంజిరెడ్డికి టీచర్ ఎమ్మెల్సీ మల్కా కొమురయ్యకు రాజకీయమే కొత్త కానీ ఈ ఇద్దరు విజయం సాధించారంటే అది భారతీయ జనతా పార్టీ క్షేత్రస్థాయి కార్యకర్తల పనితీరు సుప్రీం లీడర్ నరేంద్ర మోడీ ఇమేజ్ కారణంమని ఆయన అన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇవే ఫలితాలు వస్తాయని ఆయన తెలిపారు. ఖైరతాబాద్ లో ఉప ఎన్నికలు వస్తాయని, అక్కడ భారతీయ జనతా పార్టీ గెలుస్తామని నిన్నటి రోజు ఆలస్యంగా సమాచారం ఇచ్చి అఖిలపక్ష సమావేశానికి రమ్మంటే ఎలా అని ధర్మపురి అరవింద్ ప్రశ్నించారు సీఎం హాజరవుతారని డిప్యూటీ సీఎం నేతృత్వంలో వహిస్తారని సమాచారం ఇచ్చారు.సీఎం పక్కన ఉండగా డిప్యూటీ సీఎం ఎలా అధ్యక్షత వహిస్తారని,ఇది ప్రోటోకాల్ కాదన్నారు. మేము రాజకీయాలకు అతీతంగా పని చేస్తుంటే బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి జిల్లాలో అడ్డు పుల్లలు పెడుతున్నారని మండిపడ్డారు కాంగ్రెస్ నాయకులు పనిచేయరు చేసేవాళ్లను చేయనీయడం లేదని అన్నారు.ఇలాంటి వాళ్ళను నమ్ముకుంటే రేవంత్ రెడ్డి నట్టేట మునిగిపోతారని చెప్పారు.ఈ సమావేశంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు దినేష్, కులాచారితో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ టియుడబ్ల్యూజే ఐజేయు ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు..

**ముఖ్యఅతిథిగా హాజరైన అల్లాదుర్గ్ సిఐ రేణుక రెడ్డి**



**టేక్మాల్,మార్చి 08(సూర్యరేఖ)** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని టేక్మాల్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల వసతి గృహంలో శనివారం మహిళా దినోత్సవం వేడుకలు ప్రెస్ క్లబ్ టియుడబ్ల్యూజే ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అల్లాదుర్గ్ సిఐ రేణుక రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, పాఠశాల విద్యార్థులతో కలిసి మహిళా దినోత్సవం వేడుకలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా సిఐ రేణుక రెడ్డి మాట్లాడుతూ...మహిళా దినోత్సవం సందర్భంగా అందరికి శుభాకాంక్షలు తెలిపారు.స్త్రీలు అన్ని రంగాల్లో రాణించాలని,విద్యార్థినులు ఇష్టంతో విద్యను అభ్యసిస్తే ఉన్నత శిఖరాలను చేరుకుంటారన్నారు.డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చాలా గొప్ప పనిచేశారని,భారత రాజ్యాంగంలో మహిళలకు సమాన హక్కులు కల్పించారన్నారు. మహిళలందరూ పురుషులతో పోటీ పడుతూ అన్నిరంగాలలో ముందుకు సాగాలని సిఐ రేణుక పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు యాదయ్య,ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు ఆనంద్ కుమార్,కంది భాగయ్య,మహేందర్ రెడ్డి,కృష్ణ,అశోక్, రాములు, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద శివనూరు ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులు అయిన వేళ

**చేగుంట,మార్చి 08(సూర్యరేఖ)** మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్ర శుక్రవారం ప్రాథమిక పాఠశాల-పెద్దశివనూర్ స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. విద్యార్థులు ఉపాధ్యాయుల పాత్రలో అలరించారు.ఒక్కరోజు ఉపాధ్యాయులుగా మారడం చాలాసంతోషంగా అనిపించిందని, పెద్దయ్యాక ఉపాధ్యాయ వృత్తిని ఎన్ను కుంటామని విద్యార్థులు తెలిపారు. కార్యక్రమానికి పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయులు అమర్ శేఖర్ రెడ్డి,ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయురాలు,సంతోషి,గ్రామ సెక్రెటరీ ప్రశాంత్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# నేను ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడిని

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గుజరాత్ పర్యటనలో ఉన్నారు. ఇక్కడ ఆయన నవ్‌సరిలోని లఖ్‌పతి సోదరీమణులతో సమావేశమయ్యారు. నవ్‌సరిలో జరిగిన కార్యక్రమంలో ప్రధాని మోదీ ప్రసంగిస్తూ, 'నా జీవితంలో కోట్లాది మంది తల్లులు, సోదరీమణుల ఆశీస్సులు ఉన్నాయి, నేను ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడిని. అభివృద్ధి చెందిన భారతదేశం వైపు మహిళలను గౌరవించడం తొలి అడుగు అని ఆయన అన్నారు. ప్రధాని మోదీ ఇక్కడ ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా జరిగిన బహిరంగ సభలో ప్రసంగించారు. దీనికి ముందు, అతను ఓపెన్ జీప్‌లో హెలిప్యాడ్ నుండి దాదాపు 700 మీటర్ల రోడ్ షో చేయడం ద్వారా వేదిక వద్దకు చేరుకున్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అందుకే మహిళా పోలీసు సిబ్బందిని మాత్రమే భద్రతా సిబ్బందిగా నియమించారు. ఇది దేశంలోనే తొలిసారిగా జరుగుతోంది.

ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడిని అని గర్వంగా చెప్పుకోగలను అని ప్రధానమంత్రి మోదీ అన్నారు. నా జీవిత ఖాతాలో కోట్లాది మంది తల్లులు, సోదరీమణులు, కుమార్తెల ఆశీర్వాదాలు ఉన్నాయి. ఈ ఆశీర్వాదాలు నిరంతరం పెరుగుతున్నాయి. అందుకే ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడిని అని చెబుతున్నానని ప్రధాని స్పష్టం చేశారు.



బహిరంగ సభలో ప్రసంగిస్తూ ప్రధాని మోదీ, మహిళా దినోత్సవం, మాతృభూమి గుజరాత్‌లో జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ ప్రత్యేక రోజున ఇంత పెద్ద సంఖ్యలో మహిళలు హాజరై, వారి ప్రేమ, ఆప్యాయత, ఆశీర్వాదాలకు నేను మాతృశక్తికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని మోదీ అన్నారు. గుజరాత్ సఫల్ - గుజరాత్ మైత్రి అనే రెండు పథకాలను ప్రధాని మోదీ ఇక్కడి నుంచి ప్రారంభించారు. అనేక పథకాల నుండి డబ్బును నేరుగా మహిళల బ్యాంకు ఖాతాలకు బదిలీ చేయడం జరిగింది. దీనికి అభినందనలు తెలిపిన ప్రధాని మహిళలకు అంకితం చేస్తున్నట్లు తెలిపారు.

నేడు భారతదేశం మహిళల నేతృత్వంలోని అభివృద్ధి మార్గంలో పయనించిందని ఆయన అన్నారు. మా ప్రభుత్వం మహిళల జీవితాల్లో గౌరవం, సౌలభ్యం రెండింటికీ అత్యంత ప్రాధాన్యతనిస్తుంది. కోట్లాది మంది మహిళలకు మరుగుదొడ్లు నిర్మించడం ద్వారా వారి గౌరవాన్ని పెంచామన్నారు. కోట్లాది మంది మహిళలను వారి ఖాతాలను తెరవడం ద్వారా బ్యాంకింగ్‌కు అనుసంధానించామన్నారు. ఉజ్వల సిలిండర్లను అందించడం ద్వారా, మహిళలను పొగ వంటి సమస్యల నుండి రక్షించామని ప్రధాని మోదీ తెలిపారు. సామాజిక స్థాయిలో, ప్రభుత్వ స్థాయిలో, పెద్ద సంస్థలలో, మహిళలకు మరింత ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది అది రాజకీయ రంగం అయినా, క్రీడా రంగం అయినా, న్యాయవ్యవస్థ అయినా, పోలీసులైనా.. దేశంలోని ప్రతి రంగంలోనూ, ప్రతి కోణంలోనూ మహిళల జెండా ఎగురుతోందని ప్రధాని పేర్కొన్నారు. దేశ ఆత్మ గ్రామీణ భారతదేశంలో నివసిస్తుందని గాంధీజీ చెప్పేవారు అని ప్రధాని మోదీ సమావేశంలో అన్నారు. గ్రామీణ భారతంఆత్మ గ్రామీణ మహిళల సాధికారతలో నివసిస్తుందని దానికి మరో వాక్యాన్ని జోడిస్తున్నానన్నారు అందుకే ఎన్డీయే ప్రభుత్వం మహిళల హక్కులకు, మహిళలకు కొత్త అవకాశాలకు అత్యంత ప్రాధాన్యతనిచ్చిందని ప్రధాని గుర్తు చేశారు.

# కర్నాటకలో ఇజ్రాయిలీ టూరిస్టు, మరో మహిళపై గ్యాంగ్ రేప్

బెంగుళూరు: కర్నాటకలో ఇద్దరు మహిళలపై సామూహిక అత్యాచారం జరిగింది. 27 ఏళ్ల ఇజ్రాయిల్ పర్యాటకులరాలితో పాటు ఓ హోమ్‌స్టే ఓనర్‌పై గ్యాంగ్ రేప్‌కు పాల్పడ్డారు. కొప్పాల్‌లో ఉన్న తుంగభద్ర కెనాల్ వద్ద గురువారం రాత్రి ఈ ఘటన జరిగింది. దాడికి పాల్పడ్డ నిందితులు.. మహిళలతో కలిసి ఉన్న మరో ముగ్గుర్ని కాలువలోకి తోసివేశారు. అమెరికాకు చెందిన డేనియల్, మహారాష్ట్ర పర్యాటకుడు పంకజ్‌లు కాలువ నుంచి ప్రాణాలతో బయటకు వచ్చారు. అయితే ఒడిశాకు చెందిన బిబాష్ అనే వ్యక్తి ఆచూకీ లేదు. నిందితుల్ని త్వరలో అరెస్టు చేయనున్నట్లు పోలీసులు వెల్లడించారు. సామూహిక అత్యాచారానికి గురైన ఇద్దరు మహిళలు ప్రస్తుతం ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. డిన్నర్ చేసి తుంగభద్ర లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ వద్ద విహారానికి వెళ్లిన సమయంలో బైక్‌పై వచ్చిన వ్యక్తులు తమపై దాడి చేసినట్లు హోమ్‌స్టే ఓనర్ తన ఫిర్యాదులో పేర్కొన్నది. పెట్రోల్ ఎక్కడ దొరుకుతుందని అడిగారని, ఆ తర్వాత డబ్బులు డిమాండ్ చేశారని చెప్పింది. డబ్బులు ఇచ్చేందుకు నిరాకరించడంతో, వాళ్లు పర్యాటకులపై దాడి చేశారని, మహిళల్ని రేప్ చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. నేరానికి పాల్పడిన తర్వాత బైక్‌పై పారిపోయినట్లు చెప్పారు. పర్యాటకుల్లో ఇద్దరు విదేశీయులు



ఉన్నారని, దాంట్లో ఓ ఇజ్రాయిలీ మహిళ ఉన్నట్లు కొప్పాల్ ఎస్పీ రామ్ అరసిద్ది తెలిపారు. అగ్నిమాపక సిబ్బంది, పోలీసు డాగ్ స్క్వాడ్.. మిస్సింగ్ టూరిస్టు గురించి వెతుకుతున్నారు. అత్యాచారానికి గురైన మహిళలు ఆస్పత్రిలో కోలుకుంటున్నారు. వాళ్లను ప్రైవేటు ఆస్పత్రికి తరలించనున్నట్లు పోలీసులు తెలిపారు. మహిళలు ఇచ్చిన ఫిర్యాదు ధారంగా.. రేప్, గ్యాంగ్ రేప్, దొంగతనం కేసు బుక్ చేశారు. నిందితుల్ని గుర్తించామని, రెండు స్పెషల్ టీమ్స్ దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు.

# 'అది ఫ్రిజ్, వాషింగ్ మెషీన్ కాదు.. యుద్ధ విమానం'

**న్యూఢిల్లీ:** ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎఫ్-35 ఫైటర్ జెట్ విమానాలను భారత్ కు అమ్మడానికి హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ప్రధాని నరేంద్ర మోదీ అమెరికా పర్యటనలో అధునాతన ఐదో తరం ఎఫ్ 35 జెట్ విమానాలను భారత్ కు విక్రయించడానికి ట్రంప్ హామీ ఇచ్చారు. అయితే ఈ ఒక్కో ఫైటర్ జెట్ విమానం విలువ 80 మిలియన్ డాలర్లు( సుమారు రూ. 680 కోట్లు) ఉంటుంది.

**ఇలా వెళ్లి అలా తెచ్చుకునే వస్తువు కాదు..**

అయితే దీనిపై భారత ఎయిర్ ఫోర్స్ చీఫ్ ఏపీ సింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇండియా టుడే కాంక్లేవ్ లో ఏపీ సింగ్ మాట్లాడుతూ.. ఈ జెట్ ఫైటర్స్ ను పూర్తిగా అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందన్నారు. అది ఏమీ మార్కెట్ కు ఇలా వెళ్లి అలా తెచ్చుకునే వాషింగ్ మిషీన్, ఫ్రిడ్జ్ లాంటి కాదని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం భారత్ కు అధునాతన యుద్ధ విమానాల ఆవశ్యకత ఉందంటూనే, మనం వాటిని కొనుగోలు చేసే క్రమంలో టెక్నాలజీని అన్ని విధాలు పరిక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇక్కడ ఒక జెట్ ఫైటర్ ను కొనుగోలు చేస్తున్నామంటే దాని



సామర్థ్యంతో పాటు దాని ఖరీదును కూడా బేరీజు వేసుకోవాలన్నారు. ఆ జుట్ ఫైటర్స్ ను కొనుగోలు చేయడానికి ఇంకా తమకే అమెరికా నుంచి ఆపర్ ఏమీ రాలేదని, వచ్చినప్పుడు దానిపై సమ గ్రంగా పరిశీలన చేసిన నిర్ణయం తీసుకుంటామన్నారు

**మన దేశం నుంచి 2035లోనే..**

ప్రస్తుతం చైనా ఆరో జనరేషన్ యుద్ధ విమానాలను వాడటానికి సిద్ధమైన క్రమంలో మనం ఇంకా ఐదో జనరేషన్ ప్రోగ్రామ్ లో ఉన్నామన్నారు. మన దేశ ఐదవ తరం ఫైటర్ జెట్ ప్రోగ్రామ్? లో భాగంగా అడ్వాన్స్‌డ్ ఇండియా కాంబెట్ ఎయిర్ క్రాఫ్ట్(ఏఎంసీఏ) ఇంకా అభివృద్ధి దశలోనే ఉందని, మన దేశం నుంచి అధునాతన యుద్ధ విమానం 2035లో అందుబాటులోకి రావచ్చని పేర్కొన్నారు. అప్పటివరకూ యుద్ధ విమానాలను బయట నుంచే తెచ్చుకోక తప్పదన్నారు. ప్రస్తుత తరుణంలో చైనా ఆరో తరం ఫైటర్ జెట్ ల వాడకానికి సిద్ధం కాగా, పాకిస్తాన్ ఎఫ్ 16 ఫైటర్ జెట్ ల కోసం అమెరికా నుంచి నిధులు సమకూరుస్తున్న తరుణంలో అధునాతన సాంకేతికతను అందిపుచ్చుకోవాల్సి న అవసరం ఉందని ఏపీ సింగ్ తేల్చి చెప్పారు

# కాంగ్రెస్ నకిలీ నేతలకు బుద్ధి చెప్పాలి

గాంధీనగర్: గుజరాత్‌లో కాంగ్రెస్ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు పార్టీ అగ్రనాయకులు రాహుల్ గాంధీ. గుజరాత్‌లో కొందరు కాంగ్రెస్ నేతలు బీజేపీకి బీ-టీమ్‌గా వ్యవహరిస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ నకిలీ నేతలకు బుద్ధి చెప్పాలని ఘాటు వ్యాఖ్యలు చేశారు. లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు, ఎంపీ రాహుల్ గాంధీ గుజరాత్ పర్యటనలో ఉన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నేతలతో రాహుల్ సమావేశమయ్యారు. ఈ క్రమంలో సొంత పార్టీ నేతల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. గుజరాత్‌లో సగం మంది కాంగ్రెస్ నేతలు బీజేపీతో చేతులు కలిపారు. బీజేపీకి అనుకూలంగా పనిచేస్తున్నారు. బీజేపీకి బీటీమ్‌గా ఉన్న వారిని బయటకు పంపుతాం. బీజేపీకి అనుకూలంగా ఉన్న ఎవ్వరినీ వదిలిపెట్టేది లేదు. కాంగ్రెస్ పార్టీలో నేతలకు కొదవలేదు. తెలంగాణలో కాంగ్రెస్‌కు 22 శాతం ఓట్లు పెరిగాయి.. అసాధ్యం అనుకున్న చోట వారు సాధించి చూపించారు. గుజరాత్‌లో కూడా కాంగ్రెస్‌కు 40 శాతం ఓటు బ్యాంక్ ఉన్నది.. కానీ అందుకు భిన్నంగా పనిచేస్తూ పార్టీ ప్రతిష్టను రోజురోజుకూ దిగజార్చే ప్రయత్నం చేస్తున్నారు. ఇది సరైన పద్ధతి కాదు.. అందరూ పార్టీ లైన్‌లో ఉండి పనిచేయాల్సింది.. గీత దాటిన వారిపై వేటు వేయడానికి ఎంతో సమయం పట్టదు.. ఇప్పటికైనా



మించిపోయిందేమీ లేదు. వైఖరి మార్చుకొని పార్టీ కోసం పనిచేయాలి. పీసీసీ నుంచి కింది స్థాయి కార్యకర్త వరకు అందరూ పనిచేయాలని పిలుపునిచ్చారు. అలాగే, గత 30 ఏళ్లుగా గుజరాత్‌లో కాంగ్రెస్ అధికారంలో లేదు. నేను ఇక్కడికి వచ్చిన ప్రతీసారీ 2007, 2012, 2017, 2022, 2027 అసెంబ్లీ ఎన్నికల గురించి చర్చలు జరుగుతాయి. కానీ ప్రశ్న ఎన్నికల గురించి కాదు. మన బాధ్యతలను నెరవేర్చే వరకు గుజరాత్ ప్రజలు మనల్ని ఎన్నికల్లో గెలిపించరు. ప్రజల పట్ల మనం బాధ్యతతో ఉన్న రోజున వారే మనకు అధికారం ఇస్తారు అని కీలక వ్యాఖ్యలు చేశారు.

## దారి దోపిడీ ముఠా

**అరెస్ట్..సొత్తు స్వాధీనం**





**రాజేంద్రనగర్,మార్చి 08** దారి దోపిడీకి పాల్పడిన దొంగల ముఠాకు మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు చెక్ పెట్టారు.ఎట్టికేలకు చోరీ సొత్తును రికవరీ చేశారు.రాజేంద్రనగర్ డిసిపి చింతమనేని శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారంరాజస్థాన్ శిఖర జిల్లా ఫతేపూర్‌కు చెందిన సచిన్ స్వామి కాటేదాన్‌లోని సుమిత్ మోడీకి చెందిన ఎస్ఆర్ఎమ్ ప్లాస్టిక్ కంపెనీలో పనిచేశారు.రెండు సంవత్సరాల క్రితం సచిన్‌ను యాజమాన్యం పనిలో నుంచి తొలగించింది.అప్పటినుంచి పగతో రగిలిపోయిన సచిన్ అదే కంపెనీలో పని చేస్తున్న తన గ్రామానికి చెందిన హేమంత్ శర్మతో చేతులు కలిపాడు.పటేల్ పూర్ గ్రామంలో సచిన్ తన స్నేహితులైన ప్రశాంత్, సీతారామస్వామి,బంటి స్వామితో కలిసి హైదరాబాద్‌కు వచ్చారు. అప్పటికే కంపెనీలో పనిచేస్తున్న హేమంత్ శర్మ కంపెనీలో యజమాని కదలికలను సచిన్‌కు అందించారు.సుమిత్ తను బామ్మర్ది అయిన జితేందర్ బాలాజీని రాఘవేంద్ర నగర్‌లోని తన ఇంటి నుంచి రూ.20 లక్షలు తీసుకురమ్మని ఆదేశించారు.ఆ డబ్బులను కార్మికుల జీతాలకు మెటీరియల్ సరఫరా చేసిన వ్యక్తులకు పంపిణీ చేయాలని సూచించారు.ఇది తెలుసుకున్న హేమంత్ సచిన్‌కు సమాచారం అందించాడు. టీవీఎస్ మోటార్ సైకిల్ పై లక్షల రూపాయలను తీసుకువస్తున్న జితేందర్‌ను ఎక్స్‌యూవీ 300 మహేంద్ర కారులో వచ్చిన దుండగులు మధ్యాహ్నం 2:45 సమయంలో రాఘవేంద్ర కాలనీలోని పవర్ రాటి ఇంటి ముందు ఢీకొట్టారు.జితేందర్ కింద పడిపోగానే రూ.20 లక్షల బ్యాగులు తీసుకొని స్వామి ముఠా పరార్ అయింది.సమాచారం అందుకున్న వెంటనే రాజేంద్రనగర్ డిసిపి శ్రీనివాస్ నేతృత్వంలో రాజేంద్రనగర్ మైలార్‌దేవ్‌పల్లి క్రై విభాగం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు ప్రారంభించారు.ఎస్ఓటి సీసీఎస్ పోలీసులు రెండు బృందాలుగా ఏర్పడి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి దుండగులను పట్టుకునేందుకు ప్రయత్నించారు.వాహనంలో నిర్మల్ నుంచి మహారాష్ట్ర వైపు వెళుతున్నట్టు గుర్తించారు. నిర్మల్ చెక్‌పోస్టు వద్ద చిక్కినట్టే చిక్కి తప్పించుకొని పారిపోయారు.దీంతో రాజేంద్రనగర్ ప్రత్యేక పోలీసు బృందాలు పటేల్ పూర్ గ్రామానికి చేరుకొని మాటువేసి దుండగులను పట్టుకున్నారు.వారి వద్ద 18 లక్షల రూపాయల నగదు,మూడు మొబైల్ ఫోన్లు, మహేంద్ర ఎక్స్ యువి కారును సీజ్ చేశారు. అత్యంత చాకచక్యంగా వ్యవహరించి న మైలార్‌దేవ్‌పల్లి,సిసిఎస్, ఎస్ ఓటి పోలీసులను డిసిపి చింతమనేని శ్రీనివాస్ అభినందించారు.

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు


**వేడుకల్లో పాల్గొన్న మార్కెట్ మహిళ వ్యాపారులు**



**మందమర్రి,మార్చి08(సూర్యరేఖ)** మందమర్రి పట్టణంలోని మార్కెట్ లో జనసేన పార్టీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా సీనియర్ నాయకుడు,మంథని నియోజకవర్గం ఇంచార్జ్ మాయ రమేష్ అధ్యక్షతన శనివారం నిర్వహించిన వేడుకల్లో మార్కెట్ మహిళ వ్యాపారుల పాల్గొని కేక్ కోసి సంబురాలు ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ..ప్రస్తుత పోటీ ప్రపంచంలో మహిళలు అన్ని రంగాల్లో దూసుకుపోతుండడం ఆనందాన్ని కలిగిస్తుందని అన్నారు.పురుషులకు తాము తక్కువేం కాదంటూ మహిళలు ముందుకు వస్తూ ఉండడం శుభపరిణామమని కొనియాడారు.మహిళలకు ఎప్పుడు ఏ ఆపద వచ్చినా జనసేన పార్టీ అండగా ఉంటుందని అభయమిచ్చారు.ఈ కార్యక్రమంలో తమ్మిశెట్టి మంజుల,బత్తుల సుజాత,పిట్టల శ్వేత,గడ్డం మాలతి,బుర్ర స్వప్న,సరిత,బైరి స్వప్న,షాహిన్, సుష్మ,రజిత,సమీరా,శ్యామల,జనసేన పార్టీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల సుధాకర్,మార్కెట్ వ్యాపారస్తుల అధ్యక్షులు తమ్మిశెట్టి విజయ్ కుమార్,గడ్డం అనిల్, మందమర్రి మార్కెట్ మహిళా వ్యాపారస్తులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి వాసికి గౌరవ డాక్టరేట్

**పెర్కపల్లి వాసికి ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్**



**బెల్లంపల్లి,మార్చి08(సూర్యరేఖ)** బెల్లంపల్లి మండలంలోని పెర్కపల్లి గ్రామానికి చెందిన సింగతి ఉపేందర్ కు స్వాతంత్ర్యానికి ముందు ఆంగ్లంలో రాసిన భారతీయ నాటకాల మీద పరిశోధన చేసినందుకు గానూ ఈ నెల 1 వ తేదీన ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ ను ప్రకటించింది.ఉపేందర్ ఉస్మానియా యూనివర్సిటీ ఆంగ్ల విభాగ ప్రొఫెసర్ కేఎం ప్రవీణ పర్యవేక్షణలో ఎర్లీ ఇండియన్ డ్రామా ఇన్ ఇంగ్లీష్: ఎ స్టడీ ఆఫ్ సెలెక్టెడ్ ప్లేస్ ఆఫ్ ప్రి ఇండిపెండెన్స్ ఎరా అనే అంశంపై పరిశోధన జరిపి థీసిస్ ను రాసి సమర్పించారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు,గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.



# నవ్వు తెప్పించేలా 'కిస్ కిస్ కిస్సిక్' ట్రైలర్

'పుష్ప 2'లో ఐటమ్ సాంగ్ ఉంది కదా! ఇప్పుడు ఆ లిరిక్స్ తోనే తెలుగులో ఓ సినిమా రిలీజ్ కాబోతుంది. 'కిస్ కిస్ కిస్సిక్' టైటిల్ తో ఉన్న ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ మార్చి 21న థియేటర్లలోకి తీసుకొస్తున్నారు. మార్చి 1న హిందీలో 'పింటూ కీ పప్పీ' పేరుతో సినిమా రిలీజైంది. ఇప్పుడు దాన్ని పేరు మార్చి, దక్షిణాది భాషల్ల విడుదల చేస్తున్నారు. తాజాగా ట్రైలర్ రిలీజ్ చేయగా ఫన్నీగా ఉంది. హీరో ఎవరికి ముద్దుపెడితే.. ఆ అమ్మాయిలకు మరొకరితో వెంటనే పెళ్లి అయిపోయింది. ఈ క్రమంలోనే హీరో.. తన ముద్దు పవర్ వల్ల ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నాడు. చివరకు ఏమైందనేదే స్టోరీలా అనిపిస్తుంది. ప్రముఖ కొరియోగ్రాఫర్ గణేశ్ ఆచార్య ఇందులో అతిథి పాత్రలో నటించాడు.



# రేఖా చిత్రం అంత గొప్పగా ఉందా

మొన్న జనవరి నెలలో విడుదలైన మలయాళం మూవీ రేఖా చిత్రం సంచలన విజయం సాధించింది. సంక్రాంతి పోటీ ఉన్నప్పటికీ ఒరిజినల్ వెర్షన్ కు హైదరాబాద్ లో కాసిన్ని స్క్రీన్లు ఇస్తే రోజుల తరబడి హౌస్ ఫుల్స్ పడ్డాయి. కేవలం పది కోట్ల బడ్జెట్ లోపే తీస్తే యాభై కోట్లకు పైగా వసూలు చేసి సెన్సేషన్ అయ్యింది. తెలుగు డబ్బింగ్ కోసం ప్రేక్షకులు ఎదురు చూశారు. థియేట్రికల్ గా జరక్కపోయినా ఓటిటిలో ఆ ముచ్చట తీరింది. రాజేంద్రన్ (సిద్ధికి) అనే ధనవంతుడు ఒక అడవిలోకి వెళ్లి ఫేస్ బుక్ లైవ్ లో ఆత్మహత్య చేసుకుంటాడు. స్నేహితులతో కలిసి కొన్ని సంవత్సరాల క్రితం ఒక అమ్మాయిని హత్య చేసి పూడ్చి పెట్టడమే కారణంగా చెబుతాడు. ఈ కేసు ఇన్వెస్టిగేట్ చేయడానికి పూనుకుంటాడు ఎస్ఐ వివేక్ (అసిఫ్ అలీ). దొరికిన వివరాల ప్రకారం తవ్వి చూడగా 1985లో కనిపించకుండా పోయిన రేఖా (అనస్వర రాజన్) మృతదేహమని తేలుతుంది. జూనియర్ ఆర్టిస్ట్, మమ్ముట్టి వీరాభిమానిగా ఇండస్ట్రీకి వచ్చిన రేఖ అసలెందుకు హత్యకు గురయ్యింది, దాని వెనుక దిగ్భ్రాంతి కలిగించే హంతకులు ఎవరనేది అసలు స్టోరీ. దర్శకుడు జోఫిన్ టి చాకో తీసుకున్న పాయింట్ రెగ్యులర్ క్రైమే అయినప్పటికీ దానికి మమ్ముట్టి పాత సినిమా షూటింగ్ నేపథ్యాన్ని జోడించడం రేఖా చిత్రంకి ఫ్రెష్ నెస్ తీసుకొచ్చింది. మల్లువుడ్ సినిమాల్లో సాధారణంగా చూసే ల్యాగ్ ఇందులోనూ కనిపిస్తుంది. కాకపోతే అసలు విలన్ ఎవరనేది ఊహించకుండా, సరైన సమయంలో ట్విస్టులను విప్పుకుంటూ వెళ్లిన విధానం బాగుంటుంది.



# ఛావా వీరుడికి టాలీవుడ్ స్వాగతం


హిందీ వెర్షన్ రిలీజైన మూడు వారాలకు డబ్బింగ్ విడుదల, అందులోనూ పైరసీ బారిన పడిన ముప్పు దీనికీ తప్పకపోవడం లాంటి కారణాలు ఛావా తెలుగు మీద ప్రభావం చూపిస్తాయేమోననే అనుమానాలు బద్దలయ్యాయి. ట్రేడ్ నుంచి అందుతున్న రిపోర్ట్ ప్రకారం మొదటి రోజే 2 కోట్ల 90 లక్షల దాకా వసూలైనట్టు సమాచారం. ఇది ఒక బాలీవుడ్ డబ్బింగ్ కు పెద్ద నెంబరే. ఎందుకంటే గతంలో షారుఖ్ ఖాన్, సల్మాన్ ఖాన్ లాంటి అగ్ర హీరోల అనువాదాలే పెద్ద ఫిగర్లు నమోదు చేయలేకపోయాయి. అలాంటిది ఇమేజ్ లేని విక్కీ కౌశల్ ఇంత సాధించాడంటే అది ఖచ్చితంగా శంభాజీ మహారాజ్ పుణ్యమే. ఇక్కడ గమనించాల్సిన విషయం మరొకటి ఉంది. ముందు అనుకున్నట్టు సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు రీ రిలీజ్ ప్రభావం ఛావా మీద పడింది. యూత్, ఫ్యామిలీస్, మహేష్ వెంకీ అభిమానులు ఆ సినిమా ఆడుతున్న థియేటర్లకు పోటెత్తడం ఛావా వసూళ్లను తగ్గించింది. లేదంటే ఇంకో యాభై లక్షల నుంచి కోటి దాకా అదనంగా వచ్చేదని పంపిణి చేస్తున్న గీతా ఆర్ట్స్ వర్గాల నుంచి వినిపిస్తున్న గుసగుస. నిన్న సాయంత్రం నుంచి ఛావా పికప్ బాగుందని, ప్రధాన కేంద్రాల సెకండ్ షోలు దాదాపు ఫుల్స్ పడ్డాయని అంటున్నారు. బిసి సెంటర్స్ లో కొంత నెమ్మదిగా ఉన్నప్పటికీ వారాంతానికి సెట్ అయిపోవచ్చు. ఇదే ఊపు కనక కొనసాగితే ఛావా సూపర్ హిట్ ఖాతాలో చేరిపోతుంది. ఎంత మొత్తానికి డిస్ట్రిబ్యూట్ చేస్తున్నారనే లెక్కలు ఇంకా బయటికి రాలేదు. హైదరాబాద్ లాంటి చోట్ల హిందీ వెర్షన్ ఇంకా కొనసాగిస్తున్న నేపథ్యంలో తెలుగుకు స్క్రీన్లు పెంచాలని ఫ్యాన్స్ డిమాండ్ చేస్తున్నారు.

# ఆ స్టార్ హీరోపై సంచలన వ్యాఖ్యలు

సినిమా ఇండస్ట్రీలో చాలా మంది హీరోయిన్స్ కొన్ని సినిమాలతోనే విపరీతమైన క్రేజ్ తెచ్చుకుంటున్నారు. ఒక్క సినిమా క్లిక్ అయితే చాలు తక్కువ సమయంలోనే స్టార్ హీరోయిన్ గా మారిపోతున్నారు కొందరు భామలు. కానీ మరికొంతమంది మాత్రం అలా కాదు. తక్కువ సినిమాలే చేసి ఆ ఆతరువాత కనిపించకుండా మాయం అవుతున్నారు. ఇప్పటికే తెలుగులో చాలా మంది హీరోయిన్స్ తక్కువ సినిమాలతోనే మంచి గుర్తింపు తెచ్చుకొని ఆతర్వాత టాలీవుడ్ కు దూరం అయ్యారు. అలాంటి వారిలో పైన కనిపిస్తున్న హీరోయిన్ ఒకరు. హీరోయిన్ గా సక్సెస్ అయిన ఆమె నిజజీవితంలో మాత్రం ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంది. ఏకంగా ఓ స్టార్ హీరో సుపారీ ఇచ్చి ఆమెపై లైంగిక దాడి చేయించాడు. తెలుగులో నాలుగు సినిమాలే చేసిన ఆమె ఎవరో తెలుసా.? పైన కనిపిస్తున్న హీరోయిన్ జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు ఉన్నాయి. హీరోయిన్ గా ఎంతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఆతర్వాత టాలీవుడ్ లో నాలుగు సినిమాలు చేసింది. ఆతర్వాత కన్నడ ఇండస్ట్రీకి వెళ్లి అక్కడ వరుస సినిమాలు చేసింది. ఆమె ఎవరో కాదు అందాల భామ భావన. ఈ అమ్మడు తెలుగులో గోపీచంద్ హీరోగా నటించిన ఒంటరి సినిమాతో తెలుగు తెరకు పరిచయం అయ్యింది. ఆతర్వాత నితిన్ హీరో, శ్రీకాంత్ మహాత్మ, రవితేజ నిప్పు సినిమాల్లో నటించింది. ఆతర్వాత కన్నడ ఇండస్ట్రీకి వెళ్ళిపోయింది. అక్కడ వరుసగా సినిమాలు చేసి గుర్తింపు తెచ్చుకుంది. అయితే మలయాళ స్టార్ హీరో దిలీప్ కుమార్ భావనను కిడ్నప్ చేయించి ఆమె పై గ్యాంగ్ రేప్ చేయించాడు. ఆ దిలీప్ కుమార్ ఎవరో కాదు మంజు వారియర్ మాజీ భర్త. దిలీప్ మంజువారియర్ విడిపోవడానికి భావన కారణం అని ఆయన పగ పెంచుకొని ఆమె పై లైంగిక దాడి చేయించాడు. దిలీప్, కావ్య మాధవన్, భావన కలిసి ఓసారి యూఎస్ టూర్ కు వెళ్లారు అక్కడ దిలీప్, కావ్య మాధవన్ రిలేషన్ లో ఉన్నారని భావనకు తెలిసింది. ఆతర్వాత మంజుకు కూడా దిలీప్ పై అనుమానం వచ్చింది. దాంతో మంజు భావనను పిలిచి క్లారిటీ తీసుకుంది ఆతర్వాత ఆమె దిలీప్ కు విడాకులు ఇచ్చేసింది. విడాకుల తర్వాత దిలీప్, కావ్య మాధవన్ పెళ్లి చేసుకున్నారు. అయితే మంజు వారియర్ తో విడిపోవడానికి భావన కారణమని కోపంతో భావన పై లైంగిక దాడి చేయించాడు దిలీప్. ఈ కేసులో దిలీప్ మూడు నెలలు జైల్లోనూ ఉన్నాడు. ప్రస్తుతం అతను బెయిల్ పై బయటకు వచ్చాడు. ఇప్పటికీ కోర్టులో ఈ కేసు నడుస్తూ ఉంది.



# నాని విసిరింది చాలా పెద్ద ఛాలెంజ్



నిన్న జరిగిన కోర్ట్ ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో నిర్మాతగా నాని తన సినిమా మీద చూపించిన నమ్మకం ఇండస్ట్రీలోనే కాదు ప్రేక్షకుల్లోనూ హాట్ టాపిక్ గా మారింది. కోర్ట్ ఖచ్చితంగా మీకు నచ్చుతుందని, ఒకవేళ అలా అనిపించకపోతే ఇంకో రెండు నెలల్లో వచ్చే తన హిట్ 3 ది థర్డ్ కేస్ చూడొద్దంటూ పబ్లిక్ స్టేజి మీద చెప్పడం అనూహ్య పరిణామం. గతంలో హీరోలు ఇలాంటి సవాళ్లు విసిరారు కానీ వాళ్లంతా వైరల్ కావాలనే ఉద్దేశంతో, హైప్ కోసమే అన్నారు తప్పించి నాని రేంజ్ స్టార్ ఇంత ఓపెన్ గా స్టేట్ మెంట్ ఇవ్వడం అరుదు. అందులోనూ ప్రత్యేకంగా హైప్ పెంచాలనే ప్రయత్నాలకు నాని సహజంగా దూరంగా ఉంటాడు. ఈ లెక్కన కోర్ట్ కంటెంట్ మాములుగా ఉండబోవడం లేదనేది అర్థమవుతోంది. బాలీవుడ్ లాగా తెలుగులో కోర్ట్ డ్రామాలు అంతగా ఆడిన దాఖలాలు తక్కువ. ముప్పై సంవత్సరాల క్రితం హిందీలో బ్లాక్ బస్టర్ గా నిలిచిన దామిని ఇక్కడ ఊర్మిళగా రీమేక్ చేస్తే సూపర్ ఫ్లాప్ అయ్యింది. వకీల్ సాబ్ పవన్ కళ్యాణ్ కాకుండా వేరే హీరో చేసి ఉంటే ఇంత ఫలితం దక్కేది కాదనేది ఓపెన్ సీక్రెట్. జాలీ ఎల్ఎల్బిని సప్తగిరితో తీస్తే ఆడలేదు. జాలీ ఎల్ఎల్బి 2ని పలుమార్లు వెంకటేష్ చేద్దామనుకుని డ్రాప్ అయ్యారు. రుస్తుం, ముల్క్, సెక్షన్ 375 లాంటివి డబ్బింగ్ కు పరిమితమయ్యాయి తప్పించి రీమేక్ సాహసాలు చేయలేదు. మరి కోర్ట్ లో అన్ని వర్గాలను మెప్పించేలా ఏముంటుందనే ప్రశ్నకు సమాధానం మూడు నిమిషాల ట్రైలర్ లో చెప్పేశారు కానీ అసలు కంటెంట్ వేరే లెవెల్ లో షాకిచ్చే స్థాయిలో ఉంటుందని ఇన్ సైడ్ టాక్. ఆ నమ్మకంతోనే నాని అంత పబ్లిక్ గా బాలేదనిపిస్తే హిట్ 3 చూడొద్దని పిలుపు ఇవ్వడుగా. మార్చి 14 విడుదల కాబోతున్న కోర్ట్ మంచి టైంలో వస్తోంది.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,